TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU




ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

www.telanganamuchatlu.in

వరంగల్ సంపుటి : 2 సంచిక : 19 బుధవారం 25 - 09 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in

## ములుగు మున్సిపల్ బిల్లును

# ఆమోదించండి

- గవర్నర్‌ను కలిసి విన్నవించిన మంత్రి సీతక్క



హైదరాబాద్, (సెప్టెంబర్24) : ములుగు మున్సిపాలిటీ బిల్లును తక్షణం ఆమోదించాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రి సీతక్క కోరారు. గత ప్రభుత్వ హయాంలోనే దీనిని మున్సిపాలిటీగా చేశారని గుర్తు చేశారు. ఈ మేరకు మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మారుస్తూ 2022లో అసెంబ్లీ పాస్ చేసిన బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని గవర్నర్‌కు సీతక్క వినతి పత్రం సమర్పించారు. సాంకేతికపరమైన చిక్కులతో ములుగు మున్సిపాలిటీ బిల్లు ఇంతకాలం పెండింగ్‌లోనే ఉండిపోయిన

మిగతా 2లో...

## ఓటుకు నోటు కేసులో

# కీలక పరిణామం

హైదరాబాద్ (సెప్టెంబర్ 24) : ఓటుకు నోటు ఈడీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేసు విచారణకు హాజరు కావాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీచేసింది. ఈ రోజు జరిగిన విచారణకు మత్తయ్య ఒక్కరే హాజరయ్యారు. రేవంత్ రెడ్డి,ఉదయ్ సింహా, వేం కృష్ణ కీర్తన్, సండ్ర వెంకట వీరయ్య, సెబాస్టియన్ హాజరు కాలేదు. ఈడీ కేసు విచారణలో నిందితులు హాజరు కాకపోవడంపై నాంపల్లి ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఈ రోజు విచారణకు మినహాయింపు ఇచ్చేందుకు అంగీకరించింది. తదుపరి విచారణకు తప్పకుండా హాజరుకావాల్సిందేనని స్పష్టం చేసింది. వచ్చేనెల 16వ తేదీకి విచారణను వాయిదా వేసింది. ఆ రోజు సీఎం రేవంత్ సహా నిందితులు అందరూ కోర్టుకు హాజరు కావాలని స్పష్టం చేసింది.

### ఇదీ నేపథ్యం



ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని నామినేటెడ్ ఎమ్మెల్సీ స్టీఫెన్ సన్‌కు రేవంత్ రెడ్డి డబ్బులు ఎర చూశారని ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో రేవంత్

మిగతా 2లో

## భార్యాభర్తల మధ్య గొడవ


- ఉరేసుకుని భర్త ఆత్మహత్య

సూర్యాపేట, (సెప్టెంబర్ 24) : ప్రేమ పెళ్లి చేసుకున్నాక దంపతులు మధ్య గొడవ జరగడంతో భార్య పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో భర్త ఇంట్లో ఉరేసుకొని చనిపోయిన సంఘటన సూర్యాపేట జిల్లా బాణాపురంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.

2లో

# భారత్‌కు బాగా దగ్గరైన ప్రధాని మోడీ

- అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి కీలక వ్యాఖ్యలు



న్యూయార్క్, (సెప్టెంబర్ 24) : భారత ప్రధాని అమెరికా పర్యటన సందర్భంగా అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశ చరిత్రలో అమెరికాకు బాగా దగ్గరైన ప్రధాని మోదీ అని, యూఎస్ చరిత్రలో భారత్‌కు బాగా దగ్గరైన అధ్యక్షుడు బైడెన్ అని ఆయన కొనియాడారు. ఇరు దేశాల ప్రజలకు ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న వీరిరువురి మధ్య చాలా స్నేహపూరిత సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య పెరుగుతున్న సాన్నిహిత్యానికి, సంబంధాలకు వీరి మధ్య ఉన్న స్నేహమే కారణమని పొగిడారు. భారత్ అమెరికా మధ్య పెరుగుతున్న స్నేహపూర్వక సంబంధాలు రెండు దేశాల్లో వ్యూహాత్మక, ఆర్థిక, సాయుధ, సాంస్కృతిక సహకారంలో వృద్ధికి సహకరిస్తాయని గార్సెట్టి అన్నారు. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌లు సభ్యదేశాలుగా ఉన్న క్వాడ్ శిఖరాగ్ర సదస్సును ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సహకారానికి

2లో

# ఔటర్ దాటుతున్న హైడ్రా చర్యలు

- సమీప చెరువుల రక్షణకు ప్రణాళిక
- క్షేత్రస్థాయి పరిశీలనతో ఆక్రమణదారులకు దడ

హైదరాబాద్, (సెప్టెంబర్ 24) : హైదరాబాద్‌తో పాటు నగరంతో పాటు నగరం చుట్టూ ఉన్న చెరువుల సంరక్షణపై హైడ్రా పక్కా ప్రణాళికను సిద్ధం చేస్తోంది. కొన్ని తటాకాల విషయంలో అధికారులు హద్దులు మార్చినట్లు, తప్పుడు పత్రాలు సృష్టించినట్లు హైడ్రా విచారణలో తేలింది. వాటిని చట్టపరంగా ఎదుర్కొనేందుకు కమిషనర్ రంగనాథ్ కేంద్ర ప్రభుత్వ సంస్థ సాయం తీసుకోబోతున్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఎన్‌ఆర్‌ఎస్‌సీ నుంచి 45 ఏళ్ల నాటి ఉపగ్రహ

మిగతా 2లో...

# త్వరలోనే టిటిడి పాలకమండలి నియామకం

- కసరత్తు చేస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు
- అన్ని ఆలయాల్లో నాణ్యమైన సరుకులతో ప్రసాదాలు
- దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి

అమరావతి, (సెప్టెంబర్ 24) : త్వరలోనే టీటీడీ పాలకమండలి నియామకం జరుగుతుందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. మీడియాతో మాట్లాడుతూ.. బోర్డు నియామకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కసరత్తు చేస్తున్నారన్నారు. టీటీడీ పాలకమండలితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 27 వేల దేవాలయాల పాలకమండళ్లను త్వరలోనే నియమిస్తామని ప్రకటించారు. లడ్డు వివాదం ముగిసిన అంశం అని.. తదుపరి సిట్ దర్యాప్తు నిర్వహిస్తుందని తెలిపారు. సిట్ నివేదిక వచ్చిన తరువాత విజిలెన్స్, సిట్ నివేదికలపై ప్రభుత్వం



పరిశీలన జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటుందని చెప్పారు. తిరుమల ఆలయంతో పాటు రాష్ట్రంలోని 7 ప్రధాన ఆలయాల్లో సోమవారం

2లో



## హైడ్రా కూల్చివేతల్లో

# సామాన్యులే సమిధలు

- సిఎం సోదరుడికి మాత్రం మినహాయింపులు
- కోర్టు నుంచి స్టే తెచ్చుకునేలా వెసలుబాటు
- ఇంటింటికి వెళ్ళి కండువాలు కప్పి చేర్చుకోలేదా
- ఎమ్మెల్యే గాంధీని మావాడు అంటూ ఇంకా బుకాయింపులా
- పార్టీ సమావేశంలో మండిపడ్డ బిఆర్‌ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్, (సెప్టెంబర్ 24) : హైడ్రా అక్రమ

మిగతా 2లో...

# హైదరాబాద్‌లో ఐటి దాడులు

- బొల్లా రామకృష్ణ నివాసంలో సోదాలు

హైదరాబాద్, (సెప్టెంబర్ 24) : హైదరాబాద్‌లో మరోసారి ఐటీ రైడ్స్ కలకలం రేపాయి. ఉదయం ఐదు గంటల నుంచి ఓ న్యూస్ ఛానల్ అధినేత ఇళ్లు, కార్యాలయాల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, బంజారాహిల్స్ చెక్‌పోస్టు, మాదాపూర్‌ని ఇళ్లు, ఆఫీసుల్లో సోదాలు చేస్తున్నారు. బొల్లా రామకృష్ణ న్యూస్ ఛానల్‌తోపాటు ఫైనాన్స్, హాస్పిటల్, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారు. ఐటి ఎగవేతల కారణంగానే తనిఖీలు చేస్తున్నారు. వచ్చిన ఆరోపణలు ఏంటని మాత్రం బయటకు రావడం లేదు. దాదాపు పది మంది అధికారుల బృందం ఉదయం ఐదు గంటల నుంచి ఆయన నివాసాలు, కార్యాలయాల్లో క్షుణ్ణంగా తనిఖీలు

2లో

## ఆహారంలో కల్తీ ఘటనలను

# సహించం



లక్నో (సెప్టెంబర్ 24) : సామాన్య ప్రజానీకం అనునిత్యం తీసుకునే జ్యూస్‌లు, పప్పుధాన్యాలు, బ్రెడ్ వంటి ఆహార పదార్థాల్లో మానవ వ్యర్థాలు కలుస్తున్న ఘటనలు ఇటీవల కాలంలో తరచు వెలుగు చూస్తుండటంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సీరియస్ అయ్యారు. వీటిని 'అసహ్యకరమైన' చర్యలుగా పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని, వీటివల్ల ప్రజారోగ్యానికి ముప్పు

2లో

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు తెలుగు దిన పత్రిక
TELTEL12273
బుధవారం 25 -09- 2024



# సంపాదకీయం

## మావోయిస్టులు ఈ దేశ పౌరులు కాదా?

గత నెల ఆగస్టు 24న సాక్షాత్తు దేశ హోంమంత్రి అమిత్‌షా మార్చి 2026 నాటికి మావోయిస్టు కార్యకలాపాలు నిర్మూలిస్తామని, మావోయిస్టులకు వ్యతిరేకంగా నిర్దాక్షిణ్య వ్యూహాన్ని అవలంబిస్తామని రాయ్‌పూర్‌లో ప్రకటించారు. ఆ ప్రేరణతోనే ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ సరిహద్దులో 2024 సెప్టెంబర్ 3న ఎన్‌కౌంటర్‌గా చెప్పబడుతున్న ఘటనలో తొమ్మిది మంది మావోయిస్టులను చంపారు. వెనువెంటనే సెప్టెంబర్ 5న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం పరిధిలో ఆరుగురు మావోయిస్టులు పోలీస్ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. మొత్తంగా ఒక్క 2024లోనే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోనే 136 మంది మావోయిస్టులు చంపబడ్డారు. సేఫ్ జోన్‌గా భావించి అటు నుండి వచ్చి తెలంగాణలోని భద్రాద్రి ప్రాంతంలో తలదాచుకుంటున్న వారిని నిర్మూలించే కార్యక్రమంలో భాగమే కరకగూడెంలో జరిగిన ఎన్‌కౌంటర్. రాజ్యహింసలో భాగంగా అది ఏ ప్రభుత్వమైన గానీ 1996 నుంచి 2018 వరకు దాదాపు 15 వేల మంది మావోయిస్టులను హతం చేశారు. ఈ కాలంలో నక్సల్ దాడుల వలన కానీ, పోలీసుల పొరపాట్లవల్ల కానీ దాదాపు 4000 మంది సామాన్య పౌరులు మరణించారు. నక్సల్స్ అయినా, సామాన్యులైనా మరణించిన వేలాది మంది మృతులు, హతులలో ఎక్కువ భాగం పేద, దళిత, ఆదివాసియులు ఉన్నారనే విషయం గమనార్హం. నిరుద్యోగం, ఆకలి బాధలు, అణచివేతలు, సామాజిక అవమానాలు, పేదరికం, భూమి సమస్య, చాలీచాలని వేతనాలు, కండ్ల ముందు కనపడే దౌర్జన్యాలు, అక్రమాలపై ఆవేశంతో కూడిన వర్గ కసితోనే పేదవారు నక్సల్‌గా మారుతున్నారు. దీనిని సామాజిక సమస్యగా భావించకుండా శాంతిభద్రతల సమస్యగా చిత్రీకరిస్తూ అణచివేత, నిర్మూలన కార్యక్రమాలకు ప్రభుత్వాలు శ్రీకారం చుట్టడం ఆటవిక రాజ్యాంగాన్ని తలపిస్తుందే గాని, ప్రజాస్వామ్యం భావన మచ్చుకైనా కలగడం లేదు. ఈ విధమైన నిర్మూలన కార్యక్రమాలు మొదలెట్టి రాజ్యాధికారం, పోలీసు వ్యవస్థ ద్వారా మరెంతమంది నిండు ప్రాణాలు బలితీసుకుంటారు? బలైనవారి భార్య, బిడ్డలు, తల్లిదండ్రులు, వారి ఆక్రందనలు పాలకుల చెవులకు వినపడవా? వారి వేదనలు, బాధలు కనపడవా? కమ్యూనిస్టులు, మావోయిస్టులు, ప్రశ్నించేవారు దేశద్రోహులా? వారిని చంపడానికి ఏ చట్టాలు వర్తిస్తు న్నాయి? దేశంలో ఈనాటి సమన్యాయం నినాదం వెనుక ఉన్నది కమ్యూ నిస్టులు కాదా? భారతదేశంలోని విప్లవాలకు, సామాజిక ఉద్యమాలకు పెద్ద దిక్కుగా బాసిల్లినటువంటి చంద్ర రాజేశ్వరరావు, పుచ్చల పల్లి సుందరయ్య, అలాగే కమూనిస్టు పార్టీ నాయకులు ఇంద్రజిత్‌గుప్తా, భూపేష్ గుప్తా, హీరేన్ ముఖర్జీ, గురుదాస్ దాస్‌గుప్తా భారతదేశ పార్లమెం టులో ఉత్తమ పార్లమెంటేరియన్లుగా అత్యున్నత పురస్కారాన్ని అందు కున్నారు. తెలంగాణ విముక్తి కోసం ప్రాణాలర్పించిన 4500 మంది యోధులను అందించినది కమ్యూనిస్టు పార్టీ కాదా? తెలంగాణ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, అలాగే దేశంలోని అనేక ప్రాంతాల్లోని పేద ప్రజల కొరకు భూ పోరాటాలు, వెట్టిచాకిరి విముక్తి పోరాటాలు, కుల వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమాలు ప్రారంభించింది కమ్యూనిస్టులు కాదా? ఇంకా దేశం కోసం, తెలంగాణ సమాజం కోసం సర్వస్వం త్యాగం చేసిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూం మొహియుద్దీన్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్యలాంటి యోధులను అందించింది కమ్యూనిస్టు పార్టీ కాదా? దేశంలోని ప్రతి ప్రగతిగామి చట్టం రూపకల్పన కమ్యూని స్టుల పోరాట ఫలితం కాదా? ల్యాండ్ సీలింగ్ లాంటి చట్టాల సాధన గానీ, ఎనిమిది గంటల పని హక్కు గానీ, అటవీ హక్కుల చట్టం గానీ, రైతాంగ చట్టాలు గానీ, విద్యావ్యవస్థలో మార్పులు గానీ, సాంస్కృతిక విప్లవాలు గానీ ఇవన్నీ కమ్యూనిస్టుల ద్వారానే కదా సాధ్యమైంది. తమ కవిత ద్వారా అగ్నిధార కురిపించిన దాశరథి కృష్ణమాచార్య, అలాగే ఆయన సోదరుడు దాశరథి రంగాచార్య, మాటలను తూటాలుగా పేర్చి నిప్పు కణికలు కురిపించి, సామాజిక విప్లవాగ్నిని రగిలించిన శ్రీశ్రీ, సామాన్యుడి వేదన, శోధనకు ప్రతీకగా నిలిచిన ఆరుద్ర లాంటి వారికి ప్రేరణ కల్పించింది కమ్యూనిజం కాదా? ఏ తప్పు చేయనటువంటి వరవరరావు, సాయిబాబా లాంటి మేధావులను కూడా జైళ్లలో నిర్బంధి స్తున్నారు. బెయిల్ వచ్చిన వరవరరావును కూడా బయటికి రాకుండా ఇప్పటికీ అడ్డుకుంటున్నారు.

కేంద్ర విజిలెన్స్ సంస్థల ద్వారా ప్రొఫెసర్ హరగోపాల్, జర్నలిస్టు వేణుగోపాల్ లాంటి వారిపైన కూడా ఊపా చట్టాలను ప్రయోగిస్తూ నిర్బంధాలకు గురి చేస్తున్నారు. రామకృష్ణ, గణపతి, గణేష్ ఇంకా అనేకమంది బాగా చదువుకున్న మేధావులు తమ కుటుంబాలను త్యాగం చేస్తూ అడవిబాటను ఎంచుకున్నారు. వారి మార్గం తప్పుకావచ్చు. కానీ వారి ఆవేశం న్యాయమైనదే. ముక్కు పచ్చలారని రామకృష్ణ కుమారుడు మున్నాను కూడా ఇటీవలే ఎన్‌కౌంటర్ పేరుతో హతం చేశారు. కమ్యూనిస్టు పార్టీకి, నక్సల్స్‌కు విధానపరమైన విభేదాలున్నప్పటికీ, ప్రశ్నను అణిచివేయడం, ప్రశ్నించే వారిని మానవ హననం చేయడాన్ని కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. సీపీఐ రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా నలమల్ల గిరిప్రసాద్ ఉన్న కాలంలో అక్రమ కేసులతో జైళ్లలో మగ్గుతూ, ఎటువంటి అండదండలు లేని వారిని విడిపించడం కోసం కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక లీగల్ సెల్‌ను, పౌరహక్కుల సంఘాన్ని ఏర్పాటు చేయడాన్ని గుర్తుచేస్తున్నాను.

## హైడ్రా కూల్చివేతల్లో సామాన్యులే సమిధలు

నిర్మాణాల కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి టార్గెట్‌గా చేసుకుని కేటీఆర్ కామెంట్స్ చేశారు. వారికి కోర్టుకు వెళ్లేలాగా పరిస్థితి కల్పించి సామాన్యుల ఇళ్లు మాత్రం కూల్చేస్తున్నారని మండిపడ్డారు. ఎల్‌కేజీ చదివే వేదశ్రీకి తన పుస్తకాలు తీసుకునే సమయం కూడా ఇవ్వలేదు.. 50 ఏళ్ళ కస్తూరి బాయి తన జీవనాధారమైన చెప్పుల దుకాణం కోల్పోయింది.. 72 గంటల క్రితం కొన్న ఇల్లు నేల మట్టమైంది.. వారం ముందు గృహప్రవేశం చేసుకున్న ఇల్లు, అన్ని కాగితాలు ఉన్నా.. పేక మేడలా కూల్చివేయబడింది.. తిరుపతి రెడ్డి గారు.. క్షణం కూడా సమయం ఇచ్చే ప్రసక్తే లేదన్న హైడ్రా.. మీ విషయంలో నోరు మెదపలేదు.. వాళ్లా అనుకుంటూ.. ఏకంగా మీకు 30 రోజుల టైం ఇచ్చింది.. కోర్టులో స్టే సంపాదించుకున్నారు.. ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతల రావణకాష్టంలో మట్టి కూడా అంటనిది బహుశా మీకు మాత్రమేనా.. బుల్‌డోజర్ల కింద నలిగిపోతున్న సామాన్యులకు ఆ కిటుకేదో చెప్పండని అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. అలాగే రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటింటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన సన్నాసి వెధవ ఎవడు..? అని శ్రీధర్ బాబును కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చెరువు నిండితే కప్పలన్నీ వస్తాయని సామెత ఉ ందేది.. మనం ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాం.. అధికారంలో లేం.. మీ ఎమ్మెల్యే జంపు కొట్టింది. కానీ ఇవాళ 150 మందితో సమావేశం అనుకుంటే.. వెయ్యి మందికిపైగా వచ్చారంటే శేరిలింగంపల్లి పోరాట స్ఫూర్తికి వందనం చేస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు. త్వరలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉప ఎన్నిక వస్తుంది. బరాబర్ మళ్లీ ప్రజలు బుద్ది చెబుతారు. అరికెపూడి గాంధీకి పార్టీ ఏం అన్యాయం చేసింది. ఎందుకు పోయావంటే సమాధానం లేదు. మంత్రి శ్రీధర్ బాబు అతి తెలివిగా మాట్లాడుతుండు. ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్లాడుకొని మమ్మల్ని అంటున్నరని అంటుండు. నేను ఒక్కటే అడుగుతున్నా శ్రీధర్ బాబును.. అతి తెలివి ప్రదర్శిస్తున్న మంత్రి గారూ.. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే మావోడు కాదు.. మీ వోడు అంటున్నవ్.. కొద్దిసేపు నీవు అంటున్నది నిజమే అనుకుందాం.. మరి ఆయనకు కండువా కప్పిన సన్నాసి వెధవ ఎవరు..? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి, సీనియర్ నేత కే కేశవరావు ఇంటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన దౌర్భాగ్యుడు, సన్నాసి వెధవ ఎవడు..? చెప్పు శ్రీధర్ బాబు దమ్ముంటే. చెప్పుకునేందుకు కొంత సిగ్గుమానం ఉండాలి అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

## ఔటర్ దాటుతున్న హైడ్రా చర్యలు

చిత్రాలను సేకరించేందుకు సిద్ధమయ్యారు. హైడ్రా, ఎన్ఆర్ఎస్‌సీ మధ్య త్వరలో ఒప్పందం జరగనుంది. ఇప్పుడు వెనకడుగు వేస్తే.. నగరంలో మిగిలిన అరకొర చెరువులు కూడా కబ్జా అవుతాయని, యుద్ధప్రాతిపదికన వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని హైడ్రా భావిస్తోంది. లక్ష్యం నెరవేరే వరకు వెనకడుగు ఉండదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. సరైన ఆధారాలతో కూల్చివేతలు చేపట్టినప్పుడే పనులు లక్ష్యం ప్రకారం కొనసాగుతాయని హైడ్రా భావిస్తోంది. అందులో భాగంగా ఇటీవల కమిషనర్ రంగనాథ్ బాలానగర్‌లోని ఎన్ఆర్ఎస్‌సీ కేంద్రాన్ని సందర్శించారు. శాస్త్రవేత్తలతో హైడ్రా కార్యక్రమాలను పంచుకున్నారు. చెరువుల రక్షణకు సాయం కావాలని అడిగారు. అధికారికంగా చెరువుల హద్దులను నిర్ణయించి, స్పష్టమైన పటాలను ఇవ్వాలని కోరారు. కొందరు అధికారులు ఎఫ్‌టీఎల్ హద్దులను మార్చినట్లు తెలుస్తోంది. అలాంటి సందర్భాల్లో ఎన్ఆర్ఎస్‌సీ పటాలు ఉపయోగపడతాయి. అధికారికంగా వాటిని కొనుగోలు చేస్తామని, త్వరగా ఏర్పాటు చేయాలని శాస్త్రవేత్తలను కోరాం అని రంగనాథ్ వివరించారు. ఎన్ఆర్ఎస్‌సీ సంస్థ ఇప్పటికే హైడ్రా అభ్యర్థన మేరకు 56 చెరువుల పటాలను అందజేసింది. 1979-2023 ఏళ్ల మధ్య చెరువులు ఏ విధంగా ఆక్రమణకు గురయ్యాయో చిత్రాలతో సహా వివరించింది. అనేక తటాకాలు కొన్ని రోజుల్లో కనుమరుగవుతాయని చెప్పడమే వాటి ఉద్దేశం. ఆయా పటాలను మరింత పక్కాగా రూపొందించి, హద్దులను నిర్ణయించాలని తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశోధన సంస్థను కోరడం గమనార్హం. ఈ క్రమంలో ఉపగ్రహ చిత్రాల ఆధారంగా గతంలో ఉన్న చెరువులు నాలాలు గుర్తించి త్వరగా చర్యలు చేపట్టబోతున్నారు. ఈ క్రమంలో చెరువుల రక్షణపై మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోబోతున్నారు.

## త్వరలోనే టిటిడి పాలకమండలి నియామకం

శాంతి హోమం, సంప్రోక్షణ కార్యాక్రమాలను నిర్వహించామన్నారు. రాష్ట్రంలోని మిగతా ఆలయాల్లో కూడా శాంతి హోమం, సంప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించామని అన్నారు. నాణ్యమైన ముడిసరుకులతో శ్రీవారికి ప్రసాదాలు సమర్పించాలని ఇప్పటికే సీఎం ఆదేశించారన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో నెయ్యితో పాటు ముడిసరుకులను పరిశీలించి..నాణ్యతని పరిశీలించాకే వినియోగించాలని ఆదేశించినట్లు చెప్పారు. ఉత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించామని.. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని వెల్లడించారు. వెంకటగిరి పోలేరమ్మ జాతర, కన్యాకా పరమేశ్వరి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి పేర్కొన్నారు. కాగా.. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు నివేదికలు స్పష్టం చేశాయి. దీంతో ఈ అంశాన్ని చంద్రబాబు ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. ఈ వ్యవహారాన్ని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)తో విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం సాయంత్రం లోపు అందుకు సంబంధించిన జీవోను జారీ చేయాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు సమాచారం. కాసేపటి క్రితం సచివాలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి.. డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ మహేశ్ చంద్ర లడ్హా, ఐజీ లా అండ్ ఆర్డర్ శ్రీకాంత్, ఏపీఎస్పీ డీఐజీ.రాజా కుమారిలతో సమావేశమయ్యారు. తిరుపతి లడ్డూ ప్రసాదంపై సిట్ ఏర్పాటు , అనంతపురం లో రథం దగ్ధం, తాజా శాంతి భద్రతల అంశాలపై సీఎం చర్చించినట్లు తెలుస్తోంది. మరి కాసేపట్లో సిట్‌లో ఎవరెవరు ఉండనున్నరో వెల్లడిస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది. మరోవైపు ఇదే అంశంపై సోమవారం రాత్రి సీఎం చంద్రబాబుతో డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఇంటెలిజెన్స్ చీఫ్ లడ్హా సమావేశమై చర్చించారు.

## ములుగు మున్సిపల్ బిల్లును ఆమోదించండి

విషయం తెలిసిందే. గత ప్రభుత్వ తప్పిదాలతో మున్సిపాలిటీకి ములుగు నోచుకోని పరిస్థితి. తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ బిల్లులోనే ములుగు మున్సిపాలిటీ అంశాన్ని గత ప్రభుత్వం చేర్చింది. అదే బిల్లులో జీహెచ్ఎంసీ చట్టానికి సవరణలు ప్రతిపాదించింది గత సర్కార్. దీంతో ములుగు మున్సిపాలిటీ బిల్లు గందరగోళంగా మారిపోయింది. సభ్యుల గందరగోళం నడుమ 2022లో బిల్లును అప్పటి ప్రభుత్వం పాస్ చేసింది. అయితే న్యాయపరమైన, సాంకేతికపరమైన అంశాల నేపథ్యంలో బిల్లును గత గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్ రాష్ట్రపతి ఆమోదానికి పంపించారు. దీంతో ములుగు మున్సిపాలిటీ బిల్లు పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఈ క్రమంలో బిల్లు వివరాలు గవర్నర్‌కు అందజేసిన మంత్రి సీతక్క.. ములుగుకు మున్సిపాలిటీ హోదా కల్పించే బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని విజ్ఞప్తి చేశారు.

## హైదరాబాద్‌లో ఐటి దాడులు

చేస్తున్నారు. ప్రస్తుతం బొల్లా రామకృష్ణ కూకట్‌పల్లిలోని రెయిన్‌బో విస్టాస్ ఐ బ్యాక్‌లో నివాసం ఉంటున్నారు. అక్కడ కూడా అధికారులు సోదాలు చేపట్టారు. ఎవర్నీ అటుగా వెళ్లనీయడం లేదు.

## ఆహారంలో కల్తీ ఘటనలను సహించం

వాటిల్లుతుందని అన్నారు. ఆహారంలో కల్తీ ఘటనలపై మంగళవారం నాడు అత్యున్నత స్థాయి సమావేశాన్ని యోగి ఆదిత్యనాథ్ ఏర్పాటు చేశారు. అన్ని హోటళ్లు, దాబాలు, రెస్టారెంట్లు సహా ఆహార విక్రయశాలలపై తక్షణమే సమగ్ర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాలను పెంచేందుకు కఠినమైన ఆదేశాలను జారీ చేశారు.

1.ముమ్మర తనిఖీలు:

ఆహార సంస్థలపై ముమ్మర తనిఖీలు నిర్వహించాలి. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహించాలి. ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, పోలీస్, స్థానిక యంత్రాంగం మధ్య పూర్తి సమన్వయంతో ఈ తనిఖీలు జరపాలి. ఆపరేటర్లు, మేనేజర్లు, సిబ్బందిని సైతం తనిఖీలు చేయాలి.

2.బోర్డులపై డిస్‌ప్లే

ఆహార సంస్థలు తప్పనిసరిగా తమ ఆపరేటర్లు, ప్రొప్రయిటర్లు, మేనేజర్ల పేర్లు, చిరునామాలను బోర్డులపై ప్రదర్శించాలి. ఇందుకోసం అవసరమైతే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్‌కు సవరణలు చేయాలి. ఆహార భద్రతా ప్రమాణాలు పాటించని వారిపై తక్షణ చర్యలు ఉంటాయి. ఆహార పదార్థాల తయారీ, అమ్మకాల విషయంలో ఈ కఠిన నిబంధనలు వర్తిస్తాయి.

## భారత్‌కు బాగా దగ్గరైన ప్రధాని మోడీ

శక్తివంతమైన వేదికగా పేర్కొన్నారు. క్వాడ్ సదస్సు సభ్యదేశాల మధ్య ఒక విజన్, అభివృద్ధి, సహకారం, సమస్యల పరిష్కారం గురించి చర్చించే వేదిక. ఇండో-పసిఫిక్ సమస్యలకు పరిష్కారాలను రూపొందించడానికి మేము చురుగ్గా పని చేస్తున్నాం అని గార్సెట్టి పేర్కొన్నారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నివాసంలో క్వాడ్ సదస్సు నిర్వహించారు. ఇందులోభాగంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భాగస్వామ్య ఆందోళనలు, వ్యూహాలు, కూటమిలో భాగస్వాముల మధ్య సహకారం, భవిష్యత్తులో వేయాల్సిన అడుగులపై సదస్సులో నేతలు సమగ్రంగా చర్చించారు. సముద్రయాన భద్రత, లాజిస్టిక్స్ వ్యవస్థ, మానవతా సాయాన్ని బలోపేతం చేయడం, విపత్తుల సమయంలో పునరావాస చర్యల్లో సహకరించుకోవడంపైనా చర్చించుకున్నారు. సదస్సు సందర్భంగా 'విల్మింగ్టన్ డిక్లరేషన్' పేరుతో సభ్యదేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. నాలుగు దేశాల కూటమి బలం మునుపటి కంటే పెరిగిందని క్వాడ్ పేర్కొంది. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య విలువలు, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతలకు కట్టుబడి ఉంటామని, ఐరాస సహా ఎలాంటి ప్రపంచ వేదికల ద్వారా బలప్రయోగానికి పాల్పడబోమని పేర్కొంది.ప్రధాని మోదీ విడివిడిగా జపాన్ ప్రధాని ఫుమియో కిషిద, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌లతో సమావేశమయ్యా రు. మౌలిక సదుపాయాలు, సెమీకండక్టర్లు, రక్షణ రంగాల్లో పరస్పర సహకారం గురించి చర్చించారు. భారత్-జపాన్‌ల సంబంధాలు ప్రపంచ శ్రేయస్సుకు తోడ్పడతాయని అన్నారు. అనంతరం ఆయన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ద్వైపాక్షిక భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు భారత్ మద్దతును మోదీ పునరుద్ఘాటించారు.

## భార్యాభర్తల మధ్య గొడవ

బాణాపురం గ్రామానికి చెందిన బాణాల శ్రీనివాస్, బరాఖత్ గూడానికి చెందిన యువతి ప్రేమించుకున్నారు. శ్రీనివాస్ హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇరు కుటుంబ సభ్యులను ఒప్పించి వారు ప్రేమ వివాహం చేసుకున్నారు. గత కొంతకాలంగా దంపతుల మధ్య గొడవలు రావడంతో భార్య తన పుట్టింటికి వెళ్లిపోయింది. బరాఖత్ గూడాకు వెళ్లి భార్యను కాపురానికి రమ్మని అడిగాడు. భార్యతో గొడవ తారాస్థాయికి చేరుకోవడంతో అక్కడి నుంచి అతడు బాణాపురం వచ్చాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో శ్రీనివాస్ ఉరేసుకున్నాడు. శ్రీనివాస్ తండ్రి కృష్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం

రెడ్డి టీడీపీలో ఉన్నారు. ఏసీబీ కేసు నమోదు చేయడంతో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లారు. తర్వాత బెయిల్ రావడంతో బయటకు వచ్చారు. ఏసీబీ అధికారులు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసే సమయంలో ఆయన వద్ద ఉన్న బ్యాగులో రూ.50 లక్షల నగదు ఉంది. ఆ నగదు అక్రమంగా చలామణి జరిగిందని ఏసీబీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి రిఫర్ చేసింది. ఓటుకు నోటు కేసులో ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు.

ఈడీ విచారణ

ఓటుకు నోటు కేసులో ఏసీబీ విచారణతోపాటు ఈడీ విచారణ కూడా జరుగుతోంది. ఏసీబీ కేసును ఇతర రాష్ట్రానికి బదిలీ చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ కేసును విచారించిన సర్వోన్నత న్యాయస్థానం మరో రాష్ట్రానికి బదిలీ చేసేందుకు అంగీకరించలేదు. తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి సీఎం అయినందున కేసు దర్యాప్తు విషయంలో జోక్యం చేసుకోవద్దని రేవంత్ రెడ్డికి స్పష్టం చేసింది. ఓటుకు నోటు కేసులో జెరూసలెం మత్తయ్య ఒక్కరే ఏసీబీ కేసు, ఈడీ కేసులో విచారణకు హాజరవుతున్నారు. మిగతా నిందితులు గైర్హాజరు అవుతున్నారు. విచారణ మినహాయింపు కోరుతూ పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. ఈడీ కేసులో నాంపల్లి కోర్టు తాజా ఆదేశాలతో అక్టోబర్ 16వ తేదీన ఏం జరగనుందనే ఉత్కంఠ నెలకొంది.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

## హెల్త్ క్యాంప్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**హసన్ పర్తి తెలంగాణ ముచ్చట్లు :** హసన్ పర్తి మండల కేంద్రంలో ప్రతిమ రిలీఫ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామాల ప్రజలు హెల్త్ క్యాంపును సద్వినియోగపరచుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్,గొర్రె కిరణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## స్కేటింగ్ లో సత్తా చాటిన "సర్వజ్ఞ విద్యార్థిని"




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం లో ఈ నెల 22న సర్దార్ పటేల్ స్టేడియం లో స్కేటింగ్ అసోసియేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో సర్వజ్ఞ విద్యార్థిని ఏ. నివేదిత సోషిని పాల్గొని సిల్వర్ మరియు బ్రాంజ్ పతకం ను లుచుకున్నది. ఈ సందర్భంగా సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్స్ ఆర్వీ. నాగేంద్ర కుమార్, నీలిమా "ద్యార్థిని ని అభినందించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పోటీదారులతో పోటీపడి సర్వజ్ఞ విద్యార్థిని అత్యుత్తమ రస్కారాన్ని కైవసం చేసుకున్నది. సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు ఈ రంగంలోనే కాక చెస్, టేబుల్ జెన్నిస్, స్కేటింగ్, ఒలింపియాడ్ పోటీలలో గొప్ప ప్రతిభను కనబరచి మా సర్వజ్ఞ విద్యాసంస్థ యొక్క -రవాన్ని పెంపొందించారు. ఇలాంటి కళలను ప్రోత్సహించడంలో సర్వజ్ఞ ఎప్పుడు ముందంజలో ఉంటుంది. కేవలం చదువుకే పరిమితం కాకుండా అన్ని రంగాలలో సర్వజ్ఞ విద్యార్థులు వారి ప్రతిభను -నబరచాలని, అందుకు తగిన ప్రోత్సాహాన్ని అందిస్తూ విద్యార్థుల పురోగతికి పాఠశాల యాజమాన్యం చప్పుడు తోడుగా ఉంటుంది అని తెలిపారు. ఈ సందర్భంగా సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ ఆర్వీ. నాగేంద్ర మార్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని ఇంత అద్భుతమైన ప్రతిభను కనబరిచినందుకు మ సంతోషాన్ని వ్యక్తపరిచారు. సర్వజ్ఞ పాఠశాల ఖమ్మం విడిఒస్ కాలనీ నందు అత్యంత సౌకర్యంతో, ఎంతో అనుభవం కలిగిన అధ్యాపకులతో పరిమిత విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యను ఇందిస్తూ అన్నింటా సర్వజ్ఞ తనకు తానే సాటి అని నిరూపించుకుంటుంది. ఈ సందర్భంగా డైరెక్టర్స్ ఆర్వీ. నాగేంద్ర కుమార్ , నీలిమా, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు తోటి విద్యార్థులు ఏ. నివేదిత సోపిని ని అభినందించారు. మున్ముందు మరెన్నో విజయాలను కాధించాలని నివేదిత సోషిని ని ఆశీర్వదించారు.

## కారెం శివాజీని కల్సిన మాల మహానాడు నేతలు



**రాజమహేంద్రవరం,సెప్టెంబరు 24 తెలంగాణ ముచ్చట్లు :** మాలమహానాడు మాజీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ కారెం శివాజీని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆయన నివాసంలో మాల మహానాడు నాయకులు ఉల్లం రవి, గారా త్రినాథ్, గారా అప్పారావు,నేతల కిషోర్, గుటాల మూర్తి,అబ్బాస్, కాకర్ల రామారావు,బుజ్జి, తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, తదనంతర పరిణామాలపై చర్చించారు.అలాగే దళితులు ఎదుర్కొంటున్న పలు అంశాలపై, సమస్యలపై కూడా చర్చించారు.

## ప్రజా ప్రభుత్వంలో మహిళల అభ్యున్నతికి పెద్దపీట

### - వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హసన్ పర్తి తెలంగాణ ముచ్చట్లు :** హసన్ పర్తి మండల కేంద్రంలోని ఇందిరా మహిళ శక్తి ద్వారా లబ్ధి పొంది జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ సహాయ సహకారంతో కావేరి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్నేహ క్యాంటీన్ హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రానిన్యతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో సీఎం రేవంత్ రెడ్డి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ తెలంగాణ ప్రభుత్వం 2024-25 వార్షిక బడ్జెట్‌లో మహిళా సాధికారికతకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. వారి కోసం బడ్జెట్‌లో వినూత్న పథకాలను ప్రభుత్వం ప్రతిపాదించి మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి పథకానికి రూపకల్పన చేసిందని ఈ పథకం ద్వారా 63 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరాలనేది ప్రభుత్వం లక్ష్యం అని తెలియజేశారు. ఇందుకోసం స్త్రీ నిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం సహా వివిధ మార్గాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నని అన్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వృత్తి, నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో పాటు బ్రాండింగ్, మార్కెటింగ్‌లలో మెలకువలు నేర్పించేందుకు సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం ఉమ్మడి ప్రాసెసింగ్ కేంద్రాలతో పాటు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక చిన్నతరహా పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయనున్నారని ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఏటా 5,000 గ్రామీణ సంఘాలకు ప్రాంతీయ స్థాయి సమాఖ్యలకు లబ్ధి చేకూరే విధంగా కార్యాచరణ తెలంగాణ ప్రభుత్వం చేపడుతుందని వచ్చే ఐదేళ్లలో వీటిని 25,000 సంస్థలకు విస్తరింపచేయడానికి కృషి చేస్తుందన్నారు. అనంతరం మహిళమణులు క్యాంటీన్ బాగా నడుపుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ వన మహోత్సవంలో భాగంగా చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నాగ పద్మజా, ఎపిడి సుదీర్, ఎంపీడీవో జూలూరి ప్రవీణ్ కుమార్, ఎమ్మార్వో చల్లా ప్రసాద్,పింగిళి వెంకట రాంరెడ్డి,కనపర్తి కిరణ్,గొర్రె కిరణ్ కుమార్,సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ పి సి కార్మికులకు అండగా ఉంటాం

### - వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్,నాగరాజు



**హస న్ పర్తి తెలంగాణ ముచ్చట్లు :** హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో గల ఎల్ పి సి స్లీపర్ ఫ్యాక్టరీ యజమాన్యం కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎమ్మెల్యే నాగరాజు కు వినతి పత్రం ఐ ఎన్ టి సి కార్మికులు, నాయకులు వనతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే స్పందించి యజమాన్యంతో మాట్లాడి స్థానికులను కంపెనీలో తీసుకునే విధంగా చేస్తామన్నారు. ఎల్ పి సి కంపెనీలో కార్మికులుగా స్థానికులు కొన్ని సంవత్సరాల నుంచి పని చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని యాజమాన్యం ఒరిస్సా నుండి కార్మికులను తీసుకువచ్చి తమ కడుపు మీద కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒరిస్సా నుండి వచ్చిన కార్మికులలో చైల్డ్ లేబర్,వయస్సు నిండిన ముసలి వారిని పెట్టి పనులు చేపిస్తిన్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితిలో స్థానికులను ఎలాగైనా తీసివేయాలని మేనేజ్మెంట్,కాంట్రాక్ట్ ప్రయత్నాలు చేస్తున్నారని 30 మంది కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. పీఎఫ్ కటింగ్ అయినవారిని పనిలో ఉంచి పీఎఫ్ కటింగ్ కాని కార్మికులను తీసివేయాలని కుట్రలు చేస్తున్నారు కనుక కంపెనీలో గుర్తింపు కార్మికులుగా తీసుకోని పీఎఫ్ కటింగ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ లేబర్ అధికారులు చైల్డ్ లేబర్ ను గుర్తించి యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపన బోయిన సతీష్, తంగేళ్ళపల్లి మహేందర్, మర్రి శ్రీనివాస్, గుంపుల జైపాల్ రెడ్డి, గంగారబోయిన విజయ్ కుమార్, నరిగే రమేష్, కొంగంటి కరుణాకర్, ఎలుక రాజు శ్రీనివాస్, రేనుకుంట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత సేవకులకు అభినందన సభ ఎం పి జే & ఐవైఎం

**ఎమ్మిగనూరు,తెలంగాణ ముచ్చట్లు :** మంగళవారం నాడు జాతీయ సేవా పథకం దినోత్సవం సందర్భంగా. విజయవాడ వరద బాధితులకు సేవా కార్యక్రమాలు చేపట్టి మన పట్టణానికి చేరుకున్నటువంటి మల్లెల ఆల్ఫ్రెడ్ రాజుగారు మరియు వారి టీం దాదాపు 20 మందికి, %పీజే% మరియు %ఐవీ% ఆధ్వర్యంలో నేడు వీవర్స్ కాలనీలోని అలి ఇన్స్టిట్యూట్లో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ టౌన్ ప్రెసిడెంట్ చాందన్న గారు మాట్లాడుతూ సాటి మానవులకు కృతజ్ఞత చూపనివాడు దేవునికి కూడా కృతజ్ఞత చూపడని, కుల మతాలకు అతీతంగా ఆల్ఫ్రెడ్ రాజుగారు చేపడుతున్నటువంటి సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్క యువతి యువకులు అనుసరించాలని పిలుపునిచ్చారు. ఐవైఎం ఎమ్మిగనూరు టౌన్ ప్రెసిడెంట్ ముల్లా ఇస్మాయిల్ గారు దాదాపు 8 లక్షల విలువ గల సామాగ్రిని సేకరించుకొని ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి, ఆల్ఫ్రెడ్ రాజుగారు తాను తన టీం మొత్తం కలిసి అక్కడ విజయవాడలో వరద బాధితులకు సేవలు అందించి రావడము ఎంతో అభినందనీయమని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు లాల్కోట్ కదిరన్నగారు మాట్లాడుతూ ఆల్ఫ్రెడ్ రాజుగారు మా రక్త సంబంధికులు. మదర్ తెరిసా గారు ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి మన భారత దేశంలో కుష్టి రోగులకు ఎన్నో సేవలు చేసి ఆదర్శంగా నిలిచినట్లే, ఈరోజు మన పట్టణంలో ఆల్ఫ్రెడ్ రాజుగారు తన సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచారని చెప్పారు. అలాగే రాబోయే రోజుల్లో కులమతలతీతంగా మనందరం కలిసి సేవా కార్యక్రమాలు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియజేశారు. ఎంపీజే పరిచయం చేస్తూ ఎంపీజే సమాజంలోని పౌరులకు ప్రభుత్వాలకు వారధిలా పనిచేసే ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడం కోసం కృషి చేస్తుందని తెలిపారు. విజయవాడ వరద బాధితులకు సేవా కార్యక్రమాలు చేపట్టి వచ్చిన రాజు మరియు ఆయన టీం సభ్యులందరికీ శాలువాక కప్పి మెమొంటోతో అందరిని సన్మానించడం జరిగింది.



## హారిక నాయుడుకి మంత్రి పొంగులేటి అభినందనలు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** జిల్లాకు చెందిన అడపా హారిక నాయుడు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాన్ని హారిక అందుకున్నారు. హారికను మంత్రి పొంగులేటి అభినందించి తన ఆశీస్సులను అందజేశారు. పదవికి న్యాయం చేయాలని సూచించారు.

## మండల ప్రత్యేకాధికారిగా వై.రాధాకృష్ణ



**తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్:** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారిగా జిల్లా వెటర్నరీ మరియు పశుసంవర్ధక శాఖ అధికారి వై.రాధాకృష్ణ మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో గల 2022-23,2023-24 15వ ఆర్థిక సంఘం నిధుల పెండింగ్ పనులపై మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్,మాజీ ఎంపీటీసీలతో , ఎంపీడీఓ, ఏఈ పిఆర్, ఏఈ ఇరిగేషన్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెండింగ్ పనుల పై ఎంపీడీఓ మరియు ఎంపీటీసీ లతో చర్చించి రాబోయే 15 రోజుల్లో పనులు పూర్తి చెయ్యాల్సిందిగా రాధాకృష్ణ ఆదేశించారు. అదే విధంగా పంచాయతీ సెక్రటరీ లతో గ్రామాల వారీగా రాబోయే గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ పనులు , విష జ్వరాల మీద ప్రజలకు అవగాహనా, వర్షాలకి ఇబ్బంది గురవుతున్న సమస్యల పై రివ్యూ చేశారు. అదే విధంగా పనులల్లో ఎవరైనా అలసత్వం వాయిస్తే తగిన చర్యలు ఉంటాయి అని హెచ్చరించడం జరిగింది. తదుపరి మండల ప్రత్యేక అధికారిగా రాధాకృష్ణ మొదటి సారిగా కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఎంపీడీఓ సుమన్,మండల ప్రజా పరిషత్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ, ఈజీఎస్ సిబ్బంది, సన్మానించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న తెలంగాణ ముచ్చట్లు తెలుగు దిన పత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను.
94936 69669, 9391230209

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
బుధవారం 25 -09- 2024
వరంగల్


# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

## - భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాచలం నియోజకవర్గం( భద్రాచలం)తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 24 :** భద్రాచలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలం కి చెందిన జయమ్మ కి ఆరోగ్యం బాగొలేక ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా అక్షరాల నాలభై ఎనిమిది వేల రూపాయలు (48,000రూ,,లు) చెక్కు రావడం జరిగింది. అట్టి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సంబంధితలకు అందజేసారు... వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొంబోతుల రాజీవ్, నర్రా రాము, భోగాల శ్రీనివాస్ రెడ్డి, పుల్లగిరి నాగేంద్ర, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వ్యక్తికి అండగా సిపిఐ పార్టీ

**అశ్వరావుపేట, తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 24 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వారావుపేట మండలం, పేరాయి గూడెం పంచాయతీ లో గల నల్లమల గిరి ప్రసాద్ నగర్ లో నివాసం ఉంటున్న రామ బ్రహ్మచారి అనే వ్యక్తి కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. అతనికి సిపిఐ పార్టీ అండగా నిలించింది. సిపిఐ నియోజకవర్గ నాయకులు సయ్యద్ సలీం గారి ఆధ్వర్యంలో 25 కేజీలు రైస్ బ్యాగు మరియు రూ. 2500 రూపాయల ఆర్థిక సాయంగా చేశారు. వారి కుటుంబానికి సీపీఐ పార్టీ ఎప్పుడూ అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం, మండల కార్యదర్శి రామకృష్ణ, విజయ్



కాంత్, సత్యం, చెన్నారావు,అబ్బాస్, బలరాం మరియు సిపిఐ శ్రేణులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ఆత్మీయ పలకరింపు

## - సన్నిహితుడి ఇంటికి మంత్రి శ్రీధర్ బాబు



**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 24, తెలంగాణ ముచ్చట్లు :** 20 ఏళ్లుగా తనతో సాన్నిహిత్యం కలిగి ఉన్న వ్యక్తి ఇంటికి మంత్రి శ్రీధర్ బాబు వెళ్లి ఆప్యాయంగా పలకరించడంతో అక్కడున్న వారందరూ ఆశ్చర్యానికి గురయ్యారు. రాష్ట్ర మంత్రి అందులో ప్రభుత్వ నిర్ణయాలలో కీలక పాత్ర పోషించే మంత్రిగా పేరు ఉన్న శ్రీధర్ బాబు సామాన్య జీవితం గడుపుతున్న వ్యక్తి ఇంటికి రావడంతో ఆ కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేవు.వివరాల్లోకి వెళితే%ొ% జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి దశ దినకర్మకు హాజరయ్యేందుకు మంత్రి శ్రీధర్ బాబు జమ్మికుంటకు వచ్చారు. ఈ సందర్భంగా తనతో 20 ఏళ్ల సాన్నిహిత్యం కలిగి ఉన్న పిడుగు గట్టయ్య-భాగ్య దంపతులు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతినగర్ లో ఉంటున్నారని తెలుసుకొని వారి ఇంటికి స్వయంగా వెళ్లి ఆప్యాయంగా పలకరించడంతో కాంగ్రెస్ నాయకులతో పాటు స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రిగా ఎప్పుడూ బిజీగా ఉండే శ్రీధర్ బాబు తనతో సాన్నిహిత్యం కలిగి ఉన్న పిడుగు గట్టయ్య కుటుంబ సభ్యులను పలకరించేందుకు వారి ఇంటికి రావడం తమకేంతో సంతోషాన్ని కలిగించిందని స్థానికులు తెలపడం విశేషం.

# నూతనంగా ములుగు జిల్లాకి డీపీఓ గా నియమితులైన దేవరాజు

## - మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ములుగు జిల్లా( ములుగు ) సెప్టెంబర్ 24 తెలంగాణ ముచ్చట్లు :** ములుగు జిల్లాకి నూతనంగా డీపీఓ గా బాధ్యతలు స్వీకరించిన దేవరాజు కి మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువా కప్పి అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు,ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ రవిచందర్, ములుగు మండల అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా, ములుగు మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్ ములుగు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేసోజు అభినయ్ చారి, లక్కీ, రమేష్ పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో జిల్లా స్థాయి కి ఎంపికైన రాహుల్ విద్యార్థులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ( దుమ్ముగూడెం మండలం), తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 24 :** దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం ఏ హెచ్ ఎస్ ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమ, మంగళవారం నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థులు సత్తా చాటారు..అథ్లెటిక్స్ అండర్-17 బాలుర విభాగం లో 800- మీటర్ల పరుగు పందెంలో పి . కృష్ణ చైతన్య ప్రథమ స్థానం అలాగే 200 మీటర్ల పరుగు పందెం లో కే .మనోహర్ ప్రథమ స్థానం అదేవిధంగా అండర్ -14 విభాగం లో 200 మీటర్ల పరుగు పందెం లో సి హెచ్ సాయి కిరణ్ ద్వితీయ స్థానం లలో రాణించి సత్తా చాటి జిల్లా స్థాయి కి ఎంపిక కాగా బాలికల విభాగంలో వాలీబాల్ అండర్-17 బాలికల విభాగంలో కొట్టె.జెస్విని జోనల్ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపికయ్యింది, ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్, జిల్లా స్థాయి కి ఎంపికైన విద్యార్థులను రాహుల్ విద్యాలయం చైర్మన్ డాక్టర్ డి ఎన్ కుమార్ ,ఎడ్యుకేషనల్ డైరెక్టర్ టీవీపీసీ శాస్త్రి లతో పాటు ప్రిన్సిపాల్ వర్మ




రాజు,సీనియర్ అధ్యాపకులు ఎంవీల్ నరసింహారావు, జి పి రామారావు, బి క్రాంతికుమార్, ఎస్ కె ఉస్మాన్, బోసుబాబు,కె ప్రదీప్ పలువురు అభినందనలను తెలియజేశారు.


### భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు స్కీంలను

# ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు..!




**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :సెప్టెంబర్ 24 :** తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణం , సహజ మరణం , శాశ్వత అంగవైకల్యం, పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకోవాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంరించుకోవాలని వెల్ఫేర్ బోర్డ్ అడ్వైసర్ కమిటీని నియమించి నిధులను దారి మల్లించకుండా కార్మికుల సంక్షేమమ్ కోసమే ఖర్చు చేయాలి. ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా ప్రభుత్వమే కార్మికులకు అందె విదంగా చూడాలని వెల్ఫేర్ కమిటీ డిమాండ్ చేసారు.ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం వలన నేరుగా కార్మికులకు ఇన్సూరెన్స్ డబ్బులు అందంలేడనిచిన్న చిన్న తప్పులు చూపిస్తూ ఇన్సూరెన్స్ కంపెనీలు కార్మికులకు రావాల్సిన డబ్బులు ఇవ్వలేక పోతున్నారని కార్మిక నాయకులు వాపోతున్నారు. భారీ నిర్మానాలు జరిగే దగ్గర కార్మిక శాఖ అధికారులు పన్నులు వసులు చేయక పోవడం అనుమానాలకు తావిస్తుంది.వందల్లో నిర్మాణలు జరిగితే దాంట్లో అక్కడ అక్కడ పన్ను వసులు చేయడంతో కొందరు అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి భవన కార్మిక సంఘము అధ్యక్షులు ఎస్. కుమార్, సి. ఐ.టీ.యూ వంగూరి రాములు,కార్యదర్శి కోటం రాములు, ఐ ఫ్ టీ యూ హన్మంత్,అనురాధ, జీ. చంద్రమౌళి తది తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్స్ పార్క్ కుక్క ఇక లేదు







**హైదరాబాద్ సెప్టెంబర్ 24, తెలంగాణ ముచ్చట్లు :** నమ్మకమైన విశ్వాసాని కి పెట్టింది పేరు ఈ శూనకం.. ( కాలభైరవ ) చిక్కడపల్లి వివేకనగర్ లోని పీపుల్స్ పార్క్ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనిలో గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రజలను, కాలనీ వాసులని, విద్యార్థులని కంటికి రెప్పలా కాపాడిన ఈ కలభైరవ మంగళవారం మృతి చెందడం తో జిర్ణించుకోలేక పోతున్నారు.ఇప్పుడు భైరవ లేకపోయేసరికి పార్కులో , కాలనిలో విషాద విషాదవ దనంతో ప్రజలు అవక్కు అవుతున్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే కాల భైరవ ఇకలేరు. కొత్తవాళ్ళు వస్తే అరవడం, రాత్రిల్లో దొంగలు వచ్చినా గట్టిగ అరవడంతో కాలనీ వాళ్ళు అలెర్ట్ గా ఉండేది. వివేకనగర్ ఆంజనేయ స్వామి గుడిదగ్గర నుండి చిన్న పిల్లగా ఉన్నపుడు కాలానికి వచ్చింది. అలాగే అలవాటు అవుతూ పిల్లలు, పెద్దలు బిస్కెట్స్, పాలు ఫ్రూట్ స్ తినిపించే వాళ్ళు పార్కులో పిల్లలతో బంతి ఆటలు ఆడేది కాలానిలో ఉండే ఆర్థిక శాస్త్ర నిపుణులు రమేష్ సర్ , శివ, రజని మోహన్ రావు, సీనియర్ జర్నలిస్ట్ అఖిలేష్ చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం జరిగింది . అయినా కాల భైరవ మృతిని ఆపలేకపోయారు.

# పోలె కొమురయ్య కు నష్టపరిహారం చెక్కు అందజేత

## - బోయినిపల్లి సెస్ డైరెక్టర్ : కొట్టెపల్లి సుధాకర్

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్ (బోయినిపల్లి) , తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 24 :** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం విలాసాగర్ ప్రాంతంలో మిడ్ మానేరు వరద కాలువలో విద్యుత్ షాక్ తో అదే గ్రామానికి చెందిన పోలె కొమురయ్య కు చెందిన గొర్లు మృతి చెందడం జరిగింది. ఆ గొర్రెలను వెటర్నరీ డాక్టర్ తో పంచనామా నిర్వహించగా విద్యుత్ షాక్ తో మృతి చెందాయని వెటర్నర్ డాక్టర్ ఇచ్చిన నివేదిక ప్రకారం మంగళవారం సెస్ సంస్థ పక్షాన బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ కొమురయ్య కు గొర్ల నష్టపరిహారం కింద మంజూరైన చెక్కును అందజేశారు.వారి వెంట బోయినిపల్లి సెస్ ఏ.ఈ.ప్రశాంత్, సెస్ సిబ్బంది ఉన్నారు.



# వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కోసం రూ.10 వేలు విరాళం

## -టి.ఎల్. యువసేన అధినేత,ప్రముఖ సామాజిక సేవకులు : తూడి లచ్చన్న

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్ (కొడిమ్యాల) సెప్టెంబర్ 24 తెలంగాణ ముచ్చట్లు :** జగిత్యాల జిల్లా,కొడిమ్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కోసం చొప్పదండి నియోజకవర్గానికి చెందిన టి.ఎల్. యువసేన అధినేత, ప్రముఖ సామాజిక సేవకులు తూడి లచ్చన్న సోమవారం టి.ఎల్.యువసేన సభ్యుల చేతులమీదుగా రూ.10 వేలు విరాళాన్ని అందించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# విలేకరులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

- సమాజ హితం కోసం తమ కలాన్ని గలాన్ని వినిపించే విలేకరులకు సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పార్టీ నిరంతరం అండగా ఉంటుంది
- వైరుధ్యాలను పక్కనబెట్టి విలేకరులందరూ ఐక్యంగా ముందుకు సాగాలి
- ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఈ ఘటనాలను తీవ్రంగా వ్యతిరేకించాలి
- పోలీసు వారు విచారణ చేసి సదరు దుండగులను గుర్తించి తక్షణమే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని
- సిపిఐఎంల్ మాస్ లైన్ (ప్రజాపంథ) పార్టీ డివిజన్ నాయకుడు కొండా చరణ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ( చర్ల మండలం)సెప్టెంబర్ 24 తెలంగాణ ముచ్చట్లు : : చర్ల మండలం లో గత మూడు రోజుల క్రితం మత్తు పదార్థాలు నివారించాలని మత్తు పదార్థాలు సేవించి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతను కాపాడాలని మత్తుపదార్థ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలని వార్త రాసినందుకు ప్రజాజ్యోతి విలేఖరి అలవాల సతీష్ ఇంటిపై గుర్తుతెలియని దుండగులు, ఆకతాయిలు, రౌడీ మూకల్లా రాళ్లదాడి చేయడాన్ని , ఫోన్లు చేసి బెధిరించడాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇటీవలకాలంలో చర్ల మండలంలో అక్రమాలకు పాల్పడుతున్న అక్రమార్కులు ప్రశ్నించిన వారిని బెదిరించడం, విలేకరులపై సైతం దాడులు చేయడం పరిపాటిగా సర్వసాధారణంగా మారింది ఇది సమాజ గమనానికి అత్యంత ప్రమాదకరం ప్రశ్నించేవారిని,మంచిని చెడుని సమాజం ముందుకు తీసుకువచ్చి ప్రజలకి తెలియజేసే పాత్రికేయులను దాడులు చేయడం ద్వారా బెదిరించడం ద్వారా నియంత్రించాలని అనుకోవడం దుర్మార్గం. మంచి కోసం తమ కలాన్ని గలాన్ని వినిపించే విలేకరి మిత్రులకు సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పార్టీ నిరంతరం అండగా ఉంటుందని విలేఖరి మిత్రులు ఈ విషయమై చేసే ప్రతి కార్యక్రమానికి పార్టీ సహాయ సహకారాలు ఉంటాయని విలేకరి మిత్రులు వైరుధ్యాలను భేదాభిప్రాయాలను వీడి ఐక్యంగా ముందుకు సాగాలి ఈ ఘటనను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ప్రతి ఒక్కరూ ఖండించాలి గౌరవ పోలీసు వారు ఈ విషయమై తక్షణమే విచారణ చేసి సదరు దుండగులను గుర్తించి వారిపై చట్టపరమైన కట్టిన చర్యలు తీసుకోవాలని మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సిపిఐఎంల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ డివిజన్ నాయకులు కొండా చరణ్ కోరుతున్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన పూరిల్లు

## - సర్వం కోల్పోయిన బాధిత కుటుంబం
## - కట్టుబట్టలతో బాదిత కుటుంబం. సభ్యులు






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (బూర్గంపాడు మండలం) సెప్టెంబర్ 24 తెలంగాణ ముచ్చట్లు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడుమండలం కృష్ణసాగర్ పంచాయతీ బత్తుల నగర్ గిరిజన గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో సోడే వెంకటేష్ అనే నిరుపేద ఆదివాసి కుటుంబానికి చెందిన వ్యక్తి కి సంబంధించిన పూరిల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఇల్లు దగ్ధమైతున్న గ్రామస్తులు మంటలు ఆర్పేందుకు శతవిధాల ప్రయత్నాలు చేసినా పూర్తిగా కాలి బూడిదయింది. సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు ఆర్ ఐ నరసింహారావు సంఘటన స్థలానికి చేరుకొని పూర్తిగా దగ్ధమైన ఇంటిని పరిశీలించి సుమారు 3లక్షల 80 వేల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేసినట్లు సమాచారం. అతి నిరుపేద కుటుంబానికి చెందిన సోడే వెంకటేష్ కు పూరిల్లు తప్ప ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని ఉన్న ఇల్లు కాస్త అగ్గికి బుగ్గి కావడంతో అందులోనే రేషన్ కార్డు ఆధార్ కార్డులు పలు సర్టిఫికెట్లు దగ్ధమవడంతో కట్టుకున్న బట్టలతో నిలబడ్డారు. దయగల దాతలు తమని ఆదుకోలంటూ బాధితుడి భార్య గోపమ్మ, పిల్లలు అక్షిత్, అంకిత్ వేడుకుంటున్నారు.బాధిత కుటుంబం మన కుటుంబమే కావున మానవత దృక్పథంతో మీరు కూడా స్పందించగలరు. ప్రార్థించే పెదవుల కంటే సహాయం చేసే చేతులు గొప్పవి. సోడే శ్రీరామ్ 8985600898 ఈ నెంబర్ ని సంప్రదించండి అని అన్నారు.

# లండన్ నుండి వచ్చిన ప్రముఖ పిల్లల గుండె శస్త్ర చికిత్సా నిపుణులు డా.రమణ గారిని సన్మానించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 24 తెలంగాణ ముచ్చట్లు : : హైదరాబాద్ లో లండన్ లోని ప్రఖ్యాత ఆల్డర్ హే పిల్లల ఆసుపత్రిలో గుండె శస్త్ర చికిత్సా నిపుణులుగా పని చేస్తున్న డా.రమణ గారు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చిన్న పిల్లల గుండె శస్త్ర చికిత్స క్యాంపును నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.మాతృభూమికి వారి సేవలు ఈ రకంగా ఉపయోగపడడం హర్షనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిమ్స్ అధికారి రాజ్ కుమార్, డా.ప్రవీణ్, రమణ తదితరులు పాల్గొన్నారు.



# ముత్యం రెడ్డి భౌతికయానికి నివాళులర్పించిన ఆత్రం సుగుణక్క



ఆదిలాబాద్ జిల్లా సెప్టెంబర్ 24 తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ నాయకులు దామోదర్ రెడ్డి తండ్రి ముత్యం రెడ్డి మంగళవారం తెల్లవారుజామున అనారోగ్యంతో స్వర్గస్తులైనారు.విషయం తెలుసుకున్న ఆ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క ఆదిలాబాద్ పట్టణంలోని వారి నివాసనికి వెళ్లి ముత్యం రెడ్డి భౌతికాయానికి నివాళులు అర్పించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# యువత లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి ఎన్.ఎస్.ఎస్.దోహదపడుతుంది

## -ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ : వి. అంజయ్య
## -ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఎన్.ఎస్.ఎస్.దినోత్సవం




ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్ (వేములవాడ) సెప్టెంబర్ 24తెలంగాణ ముచ్చట్లు : రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్.ఎస్.ఎస్ జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి వి. అంజయ్య, కళాశాల ప్రిన్సిపాల్ శరత్ కుమార్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన,రంగోలి,ర్యాలీ, పెయింటింగ్, ఉపన్యాస పోటీలను నిర్వహించి,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.అనంతరం ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులకు,యువతకు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుటలో,నిజాయితీ, క్రమశిక్షణ,విధేయత లాంటివి అలవడేందుకు జాతీయ సేవా పథకం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శేఖర్,మహేందర్, అశోక్,రవీందర్ మహేందర్ రెడ్డి,సంతోష్,దేవయ్య, మంగమ్మ,లత, అరుణ,జ్యోతి, దీపిక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 26న పాడిరైతుల సమస్యలపై ధర్నాను జయప్రదం చేయండి




హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 24 :తెలంగాణ పాలఉత్పత్తిదారుల సంఘం, టి.జి విజయ డెయిరీ పరిరక్షణ సమితిరాష్ట్రంలో పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకోసం తెలంగాణ పాల ఉత్పత్తిదారుల సంఘం, టి.జి విజయ డెయిరీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 26న హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద జరుగు పాడిరైతుల ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయం(ఆర్ టి సి క్రాస్ రోడ్)లో ధర్నా పోస్టర్లను ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్‌లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం సాగర్ మాట్లాడుతూ... పాడిరైతులకు 5బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. రైతాంగంలో తీవ్రమైన అసంతృప్తికి లోనవుతున్నారని అన్నారు. పాడిరైతులకు బిల్లులను 15రోజులకొకసారి ఖాతాలలో జమచేయాలని అన్నారు. లీటరుకు 5రూపాయల ప్రోత్సాహకం ఎన్నికల హామీని అమలు చేయాలని అన్నారు. పాడి సంరక్షణ మందులు గడ్డి విత్తనాలు 50% సబ్సిడీ పై ఇవ్వాలని అన్నారు. పాల టెస్టర్‌లు, చాప్ కట్టర్లు, మిల్క్ అనల్కెజర్‌లు సరఫరా చేయాలని కోరారు. పశుపోషణ పథకాన్ని అమలు చేస్తూ ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలని అన్నారు. రైతుల ఇంటి వద్దకి పశువైద్య సౌకర్యం మొబైల్ వ్యాన్‌ల ద్వారా అందించాలన్నారు. పాడి రైతుల పిల్లల చదువులకు స్కాలర్ షిప్ లు ఇవ్వాలని అన్నారు. పశు సంవర్ధక శాఖలో కాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 50కోట్లు విడుదల చేసినం మిగిలిన డబ్బులు ఖాతాలలో జమ చేస్తామని అంటున్నారు. 150కోట్ల రూపాయలకు కేవలం 50కోట్ల రూపాయలు విడుదల చేయడం వల్ల రైతాంగం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

# మసకబారుతున్న జ్ఞాపకాలు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్

హైదరాబాద్ సెప్టెంబర్ 24తెలంగాణ ముచ్చట్లు : మసకబారుతున్న జ్ఞాపకాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. మంగళవారం మతిమరుపు పై రామకృష్ణ మఠం లో బాలల సేవా విభాగం లో నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీలో గెలిచిన వారికి వాచీలు, పుస్తకాలు యోగా గురు రఘునందన్ మహారాజు, పి.స్వరూపారాణి, శోభా రాణి, ఆరతి ,డా.హిప్నో పద్మా కమలాకర్ అందజేశారు. ఆమె మాట్లాడుతూ మతిమరుపు దినోత్సవం జరుపుకోవడం ప్రజలందరికీ ఈ వ్యాధిపై అవగాహన పెంచే అవకాశం ఇస్తుందన్నారు. అల్జీమర్స్ వ్యాధి మతిమరుపును కలిగించే ఒక ప్రత్యేకమైన రోగమన్నారు. ఇది సాధారణంగా వృద్ధాప్యంలో కనిపిస్తుంది, కానీ ఈ రోజుల్లో విద్యార్థులలో ఎక్కువవు తుందన్నారు.

# సమగ్ర సస్యరక్షణతోనే అధిక దిగుబడులు



మిడుతూరు, తెలంగాణ ముచ్చట్లు : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం చెందిన ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నంద్యాల ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. ఏ. రామకృష్ణారావు, మండల వ్యవసాయ అధికారి, పీరు నాయక్ సంయుక్తంగా కలిసి మిడుతూరు మండలంలో 'అలగనూరు' మరియు 'రోల్లపాడు' గ్రామంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. శేనగ పంటలు లద్దె పురుగులు నివారణ కోసం సమగ్ర సస్యరక్షణ పద్ధతుల గురించి రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ఏ రామకృష్ణారావు రైతులకు ఈ క్రింది సూచనలు ఇవ్వడం జరిగినది. విత్తినప్పటి నుండి 25 రోజుల వరకు గుడ్ల సముదాయాన్ని ఏరి నాశనం చేయాలి. ఎకరానికి వేప నూనె 10000 పీ.పి.యం.: 200 మి.లీ./200 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. లింగాకర్షణ బుట్టలు ఎకరాకు 10 (పది) చొప్పున పెట్టుకోవాలి విత్తిన 40 రోజు నుండి 60 రోజుల లోపు దశలో యాజమాన్య పద్ధతులు చాలా ముఖ్యమైనది. పురుగు ఆశించిన పంటలో క్రింద తెలిపిన మందులలో ఏదైనా ఒకదానిని పిచికారి చేయాలి. ఎకరాకు స్పైనోసాడ్ – 70 మి.లీ/ఏకరానికి రైనాక్సిపైర్ – 80 మి.లీ/ఏకరానికి స్పైనోటరామ్ 100 మి.లీ./ఏకరానికి ఎమామెక్టిన్ బెంజోయేట్ – 80 గ్రా.ఏకరానికి థయేమిథాక్సామ్ ం లామ్డా సైహలోత్రిన్ ఏ 100 మి.లీ./ఏకరానికి పిచికారి చేసు కోవాలని రైతులకు తెలియజేయడం జరిగినది. ఈ సూచనలను రైతులకు "రైతు సేవ కేంద్రాల" ద్వార తెలియ చేయాలని డాక్టర్ ఏ రామకృష్ణారావు, మండల వ్యవసాయ అధికారిని మరియు ఏ.డీ.ఏ. ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల వి.ఏ.ఏ.లు అశోక్ మరియు పద్మావతి మరియు రైతులు పాల్గొన్నారు. కార్యక్రమం తర్వాత మొక్కజొన్న పంటను పరిశీలించి రైతుల సమస్యలకు డా ఎ రామకృష్ణారావు సమాధానాలు చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి పీరునాయక్ రైతాంగం పాల్గొన్నారు.

# ఇది మా మంచి ప్రభుత్వం

మంత్రాలయం, తెలంగాణ ముచ్చట్లు : మంగళవారం నాడు మంత్రాలయం నియోజవర్గం మంత్రాలయం మండలం చిలకల డోన గ్రామంలో ఇది మా మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు గారు, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి గారు, జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న గారు, బిజెపి పార్టీ ఇన్చార్జ్ విష్ణు గారు హాజరయ్యారు. ముందుగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాలలు వేసి టెంకాయ కొట్టి పూజలు చేశారు. అక్కడి నుంచి ఊరేగింపుగా సభాస్థలికి తీసుకువెళ్లారు.ఇది మా మంచి ప్రభుత్వం కార్యక్రమ సభ ఎంపీడీవో మని మంజరి మేడమ్ గారి అధ్యక్షతన జరిగింది. కర్నూలు ఎంపీ శ్రీ బస్తిపాటి నాగరాజు గారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు గారి నాయక నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తామని సాగునీరు తాగునీరు లోటు లేకుండా చూస్తామని చెప్పారు. ఎక్కడ గ్రామంలో సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కారం చేస్తామని చెప్పారు.

తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ ఎన్ రాఘవేంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మకండి అని మేము సంక్షేమ పథకాలు అమలు పరుస్తామని, అదేవిధంగా రాష్ట్రాన్ని కూడా అభివృద్ధి పరుస్తామని, శ్రీ ముఖ్యంగా మంత్రాలయం నియోజకవర్గం గ్రామాలన్నిటిని అభివృద్ధి పరుస్తామని సాగునీరు తాగునీరు లోటు లేకుండా చూస్తామని చెప్పారు. జనసేన పార్టీ ఇన్చార్జి లక్ష్మన్న మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం చంద్రబాబు నాయుడు గారు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కె పవన్ కళ్యాణ్ గారు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పరచి స్వర్ణాంధ్రప్రదేశ్గా మారుస్తారని తెలిపారు. రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉంది కనుక నిధులకు కొరత లేదని శ్రీ కే పవన్ కళ్యాణ్ గారు కేంద్రంతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేస్తారని గ్రామాల అభివృద్ధి చేసి చూపిస్తారని లక్ష్మన్న తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం



రావడానికి పవన్ కళ్యాణ్ గారు ఎంతో శ్రమించారని ఎన్డీఏ కూటమిలో కీలక నేతగా ఎదిగారని ఆయన శ్రమ ఫలితంగానే రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి నా విజయం సాధించిందని అన్నారు. రాష్ట్రంలోని 13826 గ్రామ పంచాయతీలకు ఆదేశాలిచ్చి ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామా పంచాయతీలలో గ్రామసభలు ఏర్పాటు చేసి వరల్డ్ రికార్డ్ స్థాపించారని లక్ష్మణ తెలిపారు. బిజెపి ఇన్చార్జ్ విష్ణు గారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు ప్రధానమంత్రిగా ఉన్నారు కాబట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తారని రాష్ట్రాన్ని సుభిక్షంగా మారుస్తారని తెలిపారు. టిడిపి, జనసేన, బిజెపి కలిసి ఎన్డీఏ కూటమిగా ఏర్పడిందని ప్రస్తుతం రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నడుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ రామాంజులు గారు, ఎస్సై పరమేష్ నాయక్ గారు, ఎంపీడీవో మని మంజరి గారు, స్పెషల్ ఆఫీసర్ నారాయణమూర్తి గారు, తిమ్మారెడ్డి గారు,మద్దిలేటి గారు, మరి ఇతర అఫీషియల్ సిబ్బంది,టిడిపి నాయకులు హనుమంతు గారు, చావడి వెంకటేష్ గారు, లక్ష్మయ్య గారు, గోపాల్ రెడ్డి గారు,జనసేన నాయకులుకార్యకర్తలు, బిజెపి నాయకులు కార్యకర్తలు, మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేశారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం







ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు : ఆత్మకురు మండలంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టినటువంటి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు మరియు శ్రీశైలం దేవస్థానం ఎక్స్ చైర్మన్. వంగల శివ రామి రెడ్డి గారు , మండల పార్టీ ప్రసిడెంట్ వరప్రసాద్ రెడ్డి గారు మరియు టౌన్ ప్రసిడెంట్ వేణుగోపాల్ గారు మరియు వ్యవసాయ శాఖ %ూణూ (=%) అంజనేయ గారు , మండల వ్యసాయాధికారి విష్ణువర్ధన్ రెడ్డి మరియు రార్స్.సైంటిస్ట్ కె. అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నటువంటి మొక్కజొన్న ,మినుము,మిరప పంటలలో అవలంబించే యాజమాన్య పద్ధతులు తెలియజేయడం జరిగింది అలాగే వివిధ శాఖల చేపడుతున్న కార్యక్రమాలు గురించి తెలియజేస్తూ స్ప్రింక్లర్స్,డ్రిప్, పైప్స్ సబ్సిడీ నందు ఉన్నాయి కావలసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు మరియు గ్రామ రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో... ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర రెడ్డి

## – రైతుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయం







నందవరం మండలం తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 24తేదీ : నందవరం మండలం పరిధిలో మూగతి గ్రామాల్లో పొలం పిలుస్తుందని కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మిగనూరు శాసనసభ్యులు డా. బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా మరో ముఖ్య వ్యక్తి కమిషనర్ నుంచి జె డి. కృప దాస్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, కె వి కె కోఆర్డినేటర్ రాఘవేంద్ర, వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి, పాల్గొని ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రైతులతో వ్యవసాయ పరంగా మాట్లాడుతూ రైతు అభ్యున్నతే లక్ష్యంగా, వరి సాగులో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు సాధించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర రెడ్డి అన్నారు. ముగతి సర్కిల్ దగ్గర పొలం పిలుస్తుంది కార్యక్రమం లొ ఆధునిక పంటలపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టడంతో పాటుగా సంబంధిత వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నదాతలను కలిసి సాగు కష్టాలు తెలుసుకుని నూతన దిగుబడులపై అవగాహన కల్పించడం జరిగితుందన్నారు. అధికారులు రైతు వద్దకు వెళ్లి పంట పరిశీలనతో పాటు లోపాలు గుర్తిస్తారని, ఈ వివరాలు రాష్ట్రస్థాయి అధికారులు పరిశీలిస్తారన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో సీఎం చంద్రబాబు నాయుడు ఆశీర్వాదంతో ఎమ్మిగనూరు రైతంగాన్ని ఆర్డీయస్ ప్రాజెకును పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. డ్రోన్ ద్వారా పిచికారి మందులు కూడా చేయవచ్చని డ్రోన్ ను బటన్ నొక్కి పొలం లోకి పంపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం శాఖ అధికారులు, అనుబంధ సంస్థ అధికారులు టీడీపీ నాయకులు, నందవరం మండల వ్యవసాయ అధికారిని స్రవంతి, విస్తరణ అధికరి సురేంద్ర నస్రీనా, వెటర్నరీ డాక్టర్ హేమంత్ కుమార్, హార్టికల్చర్ అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం టిడిపి కూటమి పాలనకు 100రోజులుపూర్తయిన సందర్భంగా

## శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు.





ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు : శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం పేరిట కార్యక్రమం చేపట్టింది మండల పరిధిలోని సిద్దేపల్లి గ్రామంలో సచివాలయం సిబ్బంది, గ్రామ పంచాయతీ సెక్రెటరీ గారు, గ్రామ తల్లారీలు మాజీ సర్పంచ్ సింగారెడ్డి గంగాధర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు,చిట్టి రెడ్డి శేనా రెడ్డి,సింగారెడ్డి రమణారెడ్డి, సింగారెడ్డి పెద్ద నంజీవరెడ్డి,చిట్యాల లింగారెడ్డి,సింగారెడ్డి,వెంకటేశ్వర్లరెడ్డి,సింగారెడ్డి గోవర్ధన్ రెడ్డి, గంగిరెడ్డి, బండి రామచంద్ర సుబ్బారెడ్డి, ఒడిశాల సుబ్బారెడ్డి, కాగుల వెంకటస్వామి, ఆటో నాగేంద్ర, నీసురమణారావు,కూకట్పల్లి సుదర్శన్ రావు, శెట్టి శ్రీను, శెట్టి ఆనంద్, కూన నాగరాజు,కుర్వ శ్రీరాములు ఆధ్వర్యంలో శనివారం నాడు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు కలిసి కార్యక్రమం నిర్వహించారు ఇంటింటికి వెళ్లి వంద రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రభుత్వ పాలన గురించి వివరించారు మేనిఫెస్టోలో తెలిపిన విధంగా పెన్షన్ 4000 రూపాయలు మెగా డీఎస్సీ అన్నా క్యాంటీన్ ఐదు రూపాయల భోజనం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం గ్రామీణ అభివృద్ధి కొరకు పంచాయతీ నిధులు ఇవ్వడం జరిగిందని ప్రతి ఇంటికి తిరిగి తెలపడం జరిగింది తెలిపారు.

# దొనకొండ నూతన విద్యుత్ లైన్ మెన్

దొనకొండ, తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 24 : టౌన్ నూతన విద్యుత్ లైన్ మెన్. గిల్లి రామకృష్ణ నియమితులయ్యారు ఇతను అసిస్టెంట్ లైన్ మెన్ గా కొచ్చర్లకోట నందు విధులు నిర్వహిస్తూ ప్రమోషన్ మీద దొనకొండ టౌన్ లైన్మెన్ గా బదిలీ అయ్యారు. ప్రస్తుతం దొనకొండ టౌన్ విద్యుత్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న టి, రాజ్ కుమార్. రుద్ర సముద్రం కు బదిలీపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ %ూజు%, నాగూర్ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# నందవరం లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- మంచి ప్రభుత్వంతో మంచి రోజులు వచ్చాయి..
- బీసీ, ఎస్ సి, కాలినిలో సి సి రోడ్లు కు శంకుస్థాప చేసిన.... జీవీజె
- కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం.
- గాజులుదిన్నే ప్రాజెక్టు నుండి నందవరం కు తాగునీటి కోసం 260 కోట్లు విడుదల చేశారు.
- ఇంటింట పైపులైన్ కోసం కోటి రూపాయలు ప్రభుత్వం విడుదల చేసింది
- దీపావళికి మూడు సిలిండర్లు అందిస్తాం ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి





నందవరం మండలం,తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 24: నందవరం మండల పరిధిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని ప్రజలు భావిస్తున్నారని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి హాఅన్నారు. మంగళవారం రోజు నందవరం మండల కేంద్రమైనా నందవరం లో 5వ రోజు ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.హా ముందుగా బీసీ కాలనీ, ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ పనులకు 40 లక్షలు తో భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర రెడ్డి . అనంతరం జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కుళాయిలు వేసే పథకం నకు పైలాన్ కు పూజా నిర్వహించి అనంతరం బస్టాండ్ దగ్గర ఉండే పంచాయతీ కార్యాలయ ఆవరణ నందు 5వ రోజు ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ మంచి ప్రభుత్వంతో.. మంచి రోజులు వచ్చాయి కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం మని, వృద్ధులకు 4 వేల పెన్షన్ అందించి వారి జీవితాల్లో సంతోషాన్ని నింపారని, మరోవైపుహాదీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ కార్యక్రమాన్నిహాప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని సూపర్ సిక్స్ పథకాలు అన్నిటినిహా దశలవారీగా నెరవేర్చి తీరుతామని తెలిపారు. వైసీపీ నాయకులకు రేపటితో ఐదేళ్లు పూర్తవుతుందని సూపర్ సిక్స్ పథకాలు చేయలేదని చెబుతున్నారు.. మన ప్రభుత్వం వచ్చి కేవలం 100 రోజులు మాత్రమే అయింది గుర్తు పెట్టుకొని మాట్లాడాలన్నారు.హాదశలవారీగా ఒక్కొక్కటి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత మా చంద్రన్న తీసుకుంటారని స్పష్టం చేశారు. వైసిపి ప్రభుత్వంలో ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని ఏం చేశారు చెప్పాలనిహాగత పాలకులను ప్రశ్నించారు. గతంలో తాను రైతుల కొరకు ఎమ్మిగనూరులోహాఆర్డీయస్ ప్రాజెక్టును రెండు వేల కోట్లతో మంజూరు చేయించుకుని వస్తే గత వైసిపి ప్రభుత్వంహారివర్స్ టెండర్ పేరిట నాశనం చేసిందన్నారు.

ఈ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటారని, ప్రతి రైతుకు సాగునీరు అందించే బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు వీరన్న గౌడ్, మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ మాధవరావు దేశాయ్, మండల కన్వీనర్ చిన్న రాముడు, మండల క్లస్టర్ ఇంచార్జి కాసిం వలి, మండల యువ నాయకుడు దేశాయ్ నెట్వర్క్ అధినేత గురు రాజారావు దేశాయ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పుష్పవతమ్మ, సోమల గూడూరు వెంకటరామిరెడ్డి, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణరెడ్డి,ఆయా శాఖల అధికారులు, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ గా కొనకళ్ల నారాయణరావు

## -జిల్లా వ్యాప్తంగా ఆనంద డోలుకల్లో తెదేపా అభిమానులు



గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : అజాత శత్రువు, మాజీ ఎంపీ, తెదేపా జిల్లా అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావును ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ పదవి వరించింది. ఆయన పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన దానికి ఫలితం దక్కింది. ఆయన పార్టీ అభ్యున్నతికి చేసిన కృషికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మిర్చి ఆర్టిసి చైర్మన్ పదవిని కట్టబెట్టారు. కొనకళ్ళ నారాయణరావుకు ఆర్టీసీ చైర్మన్ పదవి లభించడం పట్ల జిల్లా వ్యాప్తంగా తెదేపా నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి వారిలో కృష్ణాజిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి, తెదేపా నాయకులు మాదాసు ప్రసాద్, సూరగాని సూరిబాబు, కాసాని శ్రీరామ్, సుంకర యువజిత్, నిమ్మగడ్డ అరవింద్. తదితరులు ఉన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం... ప్రజా వేదిక... పొలం పిలుస్తోంది కార్యక్రమం

## - గోడ పత్రికను విడుదల చేసి కార్యక్రమాన్ని నేటి నుండి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ మరియు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్







గూడూరు, తిరుపతి, తెలంగాణ ముచ్చట్లు : ఇది మంచి ప్రభుత్వం... ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ప్రభుత్వం పలు హామీలను అమలు చేసిందని ఇది మంచి ప్రభుత్వం అనే నినాదం తో ప్రజల ముంగిటకు ప్రజావేదిక నిర్వహించి గౌ. ముఖ్యమంత్రి ఇచ్చిన స్ఫూర్తి, ఆదేశాల మేరకు ప్రజలతో మమేకమై కార్యక్రమాలు నిర్వ హించుకుంటున్నామని, అలాగే ప్రభుత్వం రైతు సోదరుల మేలు కొరకు పొలం పిలుస్తోంది అనే కార్యక్రమం నిర్వహిస్తోందని సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ మరియు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సంయుక్తంగా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం తిరుపతి జిల్లా గూడూరు చిల్లకూరు మండలం ఏరూరు నందు ఇది మంచి ప్రభుత్వం అనే బృహత్తర కార్యక్రమం ప్రజావేదికను స్థానిక ఎమ్మెల్యే, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఏరూరు సర్పంచ్ కామాక్షి తో కలిసి జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులతో ప్రజా ప్రతినిధులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పొలం పిలుస్తోంది అనే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఉపయోగార్ధం చేపడుతోందని, నేటి మంగళవారం నుండి ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే, కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పోస్టర్ ను విడుదల చేసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఈ వ్యవసాయ విస్తరణ కార్యక్రమం అని, రైతులకు నూతన సాంకేతిక పద్ధతులను తెలిపి, వారికి సంబంధించిన పొలాల సంరక్షణ, తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడి వచ్చే విధంగా చేపట్టాల్సిన మెలకువలపై వారికి సూచనలు సలహాలు ఇవ్వడం అని, వారి సమస్యలను తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకునే వేదిక ఈ పొలం పిలుస్తోంది అనే కార్యక్రమమని, ఈ కార్యక్రమంలో ముఖ్యంగా వ్యవసాయ శాఖ తో పాటు అనుబంధ శాఖలైన ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక శాఖ, షుగర్ కేన్, మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ శాస్త్ర వేత్తలు, వ్యవసాయ నిపుణులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతి వారంలో మంగళ, బుధవారం రోజులలో మాత్రమే ఉంటుందని రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపడుతారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం దేవుడి మాన్యం భూమి నందు కౌలు రైతు పండిస్తున్న వేరుశనగ పంటను డ్రిప్ ఏర్పాటును కలెక్టర్, ఎమ్మెల్యే లు పరిశీలించి అభినందించారు. కౌలు రైతులకు సిసిఆర్సి పత్రాలను వారు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ గూడూరు వాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద రావు, ఏపీఎంఐపి పిడి సతీష్, తదితర అధికారులు ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వం పై ప్రజలు తిరుగుబాటు చేశారు

## - నడుపూరు సభలో స్పష్టం చేసిన కాగిత.. బూరగడ్డ



పెడన, తెలంగాణ ముచ్చట్లు : గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం పై ప్రజలు తిరుగుబాటు చేసినట్టుగానే భావిస్తున్నామని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాజీ శాసనసభ్యులు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. పెడన మండలం నడుపూరు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం నాడు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మీద నిప్పులు చెరిగారు. రైతులకు తీవ్ర అన్యాయం చేసే ల్యాండ్ టైటిలింగ్ విధానం ప్రవేశ పెట్టడం ద్వారా జగన్ ఘోరమైన తప్పిదం చేసారని అన్నారు. పాస్ పుస్తకాల మీద జగన్మోహన్ రెడ్డి ఫోటోలను వేయించుకోవడం కూడా అంతే తప్పన్నారు. ప్రజల సొంత ఆస్తి మీద ఆయన బొమ్మలేంటి అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు వల్లే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కృష్ణప్రసాద్ అన్నారు. చంద్రబాబు నాయుడు స్టేట్స్ మెన్ అని వ్యాస్ కితాబు ఇచ్చారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు 11 లక్షల రూపాయలతో నిర్మించనున్న రహదారి పనులకు నాయకులు శంకుస్థాపన చేశారు. నేతలను శాలువాలతో స్థానిక నాయకులు ఘనంగా సత్కరించారు. గ్రామస్తులు వివిధ సమస్యలను శాసనసభ్యుని దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బూరగడ్డ కిషన్ తేజ జడ్పిటిసి అర్జ వెంకట నగేష్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుడిసెవ రామారావు మండల టిడిపి అధ్యక్షుడు శలపాటిప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ జనసేన కౌన్సిలర్ మట్టా నాగ పావని నడుపూరు టిడిపి నాయకులు పరసా వెంకటేశ్వరావు (చిన్నా) కన్నెపోటి సాయికిరణ్ సర్పంచ్ చీర్లఅనూష %శ్రీ%కృష్ణంరాజు నడుపూరు మాజీ సర్పంచ్ లు వేణు రాజనాల గౌతమ్మోహన్ రావు మండల జనసేన అధ్యక్షుడు ఊచా వెంకయ్య ఉపాధ్యక్షుడు చీర్ల నవీన్ కృష్ణ నందమూరు మాజీ సర్పంచ్ పరసా రాంబాబు చెన్నూరు కూటమి నాయకులు పంద్రాజు లక్ష్మణ పంద్రాజు హరిబాబు యర్రం శెట్టి దేవేంద్రప్రసాద్ నందిగామ ఉపసర్పంచ్ కాగిత లక్ష్మీ నాగేశ్వరావు పామర్తి వెంకటేశ్వరావు యరగాని వీరరాఘవులు క్రోవి వాయునందనరావు సమ్మెట రాంబాబు కాగిత రవి అనగాని అంకాలరావు ఎంపీడీవో రెడ్డయ్య ఈఓఆర్డి జయరాముడు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక వెంగ మొక్క పాలెం నందుగల క్విస్ ఫార్మసీ కాలేజ్ నందు నేడు ఎన్ఎస్ఎస్ దినమును ఘనముగా నిర్వహణ

ఒంగోలు, తెలంగాణ ముచ్చట్లు : స్థానిక వెంగ మొక్క పాలెం నందుగల క్విస్ ఫార్మసీ కాలేజ్ నందు నేడు ఎన్ఎస్ఎస్ దినమును ఘనముగా నిర్వహిం చారు, అని కళాశాల యాజమాన్యం డాక్టర్ నిడమనూరి సూర్య కళ్యాణ చక్రవర్తి, డాక్టర్ శ్రీ గాయత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెహ్రూ యువజన కేంద్రం ఆఫీసర్ కమల్షా గారు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సినిమా న్యూస్



## లాంగ్ ఫ్రాక్ లో మెహ్రీన్ అందాలు.. చూస్తే ఫిదానే!



మెహ్రీన్ పిర్జాదా.. నేచురల్ స్టార్ నాని కృష్ణ గాడి వీర ప్రేమగాథ మూవీతో సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ సినిమాతో స్పెషల్ ఫాలోయింగ్ ను సంపాదించుకుంది. ఆ తర్వాత ఫిల్లౌరి మూవీతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. శర్వానంద్ తో కలిసి చేసిన తన రెండో తెలుగు సినిమా మహానుభావుడు మంచి హిట్ అయింది. మాస్ మహారాజా రవితేజ రాజా ది గ్రేట్ లో లక్కీగా నటించి మెప్పించింది. తెలుగు, తమిళ్ లో అనేక సినిమాలు చేసింది. దాదాపు మెహ్రీన్ యాక్ట్ చేసిన సినిమాలు అన్నీ హిట్స్ అయ్యాయి. స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి వరుసగా తెరకెక్కించిన %ఫ్2, ఫ్%3లో మంచి ఛాన్స్ కొట్టేసింది. మెగా హీరో వరుణ్ తేజ్ సరసన నటించి హనీ ఈజ్ ద బెస్ట్ అంటూ బాగానే మార్కులు సంపాదించుకుంది. క్రేజ్ కూడా దక్కించుకుంది. కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు ఎంగేజ్మెంట్ చేసుకుని అందరికీ ఒక్కసారిగా షాక్ ఇచ్చింది. హరియాణా మాజీ ముఖ్యమంత్రి భజన్ లాల్ బిష్ణోయ్ మనవడు భవ్య బిష్ణోయ్ తో ఎంగేజ్మెంట్ చేసుకుంది. కొద్ది రోజుల తర్వాత అఫీషియల్ గా ఆ విషయాన్ని అనౌన్స్ చేసింది అమ్మడు. కానీ ఆ తర్వాత పెళ్లి క్యాన్సిల్ అయిందని చెప్పింది. ఎంగేజ్మెంట్ కాగానే పెళ్లి తర్వాత సినిమాల్లో నటించనని చెప్పిన ఆమె.. మళ్లీ సినిమాలకు సైన్ చేసేందుకు రెడీ అయింది. కానీ ఒకప్పుడు వరుస అవకాశాలు అందుకున్న ఆమెకు ఇప్పుడు లక్ కలిసి రావడం లేదు. అనుకున్న స్థాయిలో ఛాన్సులు అందుకోలేకపోతోంది. రీసెంట్ గా ఎగ్ ఫ్రీజింగ్ ప్రాసెస్ ఫాలో అయ్యి.. సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇక నెట్టింట మెహ్రీన్ సందడి మామూలుగా ఉండదు. యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ పోస్ట్ చేస్తుంటోంది. సినిమాలు లేకపోయినా.. సోషల్ మీడియాలో తన ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటోంది అమ్మడు. వారిని అసలు డిస్సపాయింట్ చేయకుండా తన గ్లామర్ షోతో అలరిస్తుంటోంది. రకరకాల ఔట్ ఫిట్స్ లో పిక్స్ దిగుతూ బ్యూటీ షేర్ చేస్తుంటోంది. తన అందాల ఆరబోతతో మైమరపిస్తుంటోంది. తాజాగా కొత్త పిక్స్ ను పంచుకుంది మెహ్రీన్ పిర్జాదా. ఇక నెట్టింట మెహ్రీన్ సందడి మామూలుగా ఉండదు. యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ పోస్ట్ చేస్తుంటోంది. సినిమాలు లేకపోయినా.. సోషల్ మీడియాలో తన ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటోంది అమ్మడు. వారిని అసలు డిస్సపాయింట్ చేయకుండా తన గ్లామర్ షోతో అలరిస్తుంటోంది.

## నెపో కిడ్స్‌ని రేసులో వెనక్కి నెట్టిన బోల్డ్ బ్యూటీ



బాలీవుడ్‌లో పాపులర్ కథానాయికలతో పోటీపడుతూ రేసులో నిలదొక్కుకోవాలంటే నేటితరం కథానాయికలు ఎలాంటి ప్రణాళికలతో ఉండాలి?.. దీనికి పక్కా సమాధానం జాన్వీకపూర్ ప్లానింగ్. సాటి నెపో కిడ్స్ అయిన సారా అలీఖాన్, అనన్య పాండే కంటే జాన్వీ తెలివిగా పావులు కదుపుతోంది. ఓవైపు బాలీవుడ్‌లో నటిస్తూనే, మరోవైపు సౌత్‌లో అగ్ర హీరోల సరసన అవకాశాలు అందుకుంటోంది. నటన పరంగా, డ్యాన్సుల పరంగా జాన్వీ కపూర్ తనదైన ముద్ర వేస్తోంది. బహుశా శ్రీదేవి నటవారసురాలిగా ఈ బ్యూటీకి ఉన్న క్రేజ్ కూడా అదనంగా సహకరిస్తోంది.అయితే నటవారసులు కానివాళ్లు ఇలాంటి చోట నిలదొక్కుకునేదెలా? అంటే... ఇప్పుడు అందరి కళ్లకు కనిపిస్తున్న బ్యూటీ త్రిప్తి దిమ్రీ. ఈ భామ ఔట్ సైడర్‌గా బాలీవుడ్‌లో ప్రవేశించినా కానీ వేగంగా ఎదిగేస్తోంది. ఇటీవల వరుసగా క్రేజీ సీక్వెల్ సినిమాల్లో నటిస్తూ బిజీ బిజీగా ఉంది. ఓవైపు బోల్డ్ పాత్రల్లో నటిస్తూ కావాల్సిన విజయాలను ఖాతాలో వేసుకున్న త్రిప్తి ఇటీవల యూత్‌ని ఆకర్షించే మరిన్ని చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. నేటితరంలో అత్యంత బిజీయెస్ట్ కథానాయికగా త్రిప్తి దూసుకెళుతోంది. అంతేకాదు ఇతర భామలతో పోలిస్తే పారితోషికాన్ని కూడా అమాంతం పెంచేసింది ఈ బ్యూటీ. ఇటీవల చాలామంది అగ్ర కథానాయికలు వరుసగా పెళ్లిళ్లతో సెటిలైపోవడం కూడా ఈతరం భామలకు కలిసొస్తోంది. ఇప్పుడు అలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ త్రిప్తీ మరింతగా బిజీ అయిపోతోంది. జాన్వీ, సారా, అనన్య, కియరా లాంటి నేటితరం కాంపిటీటర్స్ తో పోలిస్తే తన ఎంపికలు చాలా డిఫరెంట్ అని కూడా నిరూపిస్తోంది. ఆ ముగ్గురు భామలతో పోలిస్తే త్రిప్తీ దిమ్రీ డిఫరెంట్ జానర్ లను టచ్ చేస్తోంది. రష్మిక మందన్న లాంటి సౌత్ బ్యూటీ పోటీబరిలో ఉన్నా కానీ, త్రిప్తీ దిమ్రీకి అది అడ్డంకి కాదు అనడంలో సందేహం లేదు. ఇక ఇమేజ్ సమస్య లేకపోవడం కూడా తనకు పెద్ద ప్లస్ అవుతోంది. చాలామందితో పోలిస్తే సాంప్రదాయక పాత్రల్లో కాకుండా పూర్తిగా బోల్డ్ టచ్ ఉన్న పాత్రలను త్రిప్తి ఎంపిక చేసుకోవడం ప్లస్ గా మారుతోంది. బుల్బుల్ - ఖలా వంటి తొలి చిత్రాలలో మంచి నటన కనబరిచిన త్రిప్తి ఇంతలోనే యానిమల్ - బాడ్ న్యూజ్‌లో గ్లామరస్ పాత్రలతో రక్తి కట్టించింది. తదుపరి భూల్ భులయ్యా 3, ధడక్ 2 వంటి సీక్వెల్ చిత్రాలతో సత్తా చాటుతుందనడంలో సందేహం లేదు. త్వరలో విక్కీ విద్యా కా వో వాలా వీడియోలో కనిపించనుంది.

## దేవర అర్ధరాత్రి షో ఎన్ని థియేటర్స్ అంటే?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ 'దేవర' మూవీ సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అవుతోంది. సెప్టెంబర్ 26న యూఎస్ లో స్పెషల్ ప్రీమియర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఇప్పటికే యూఎస్ లో స్పెషల్ ప్రీమియర్స్ షోలకి భారీగా టికెట్లు బుక్ అయ్యాయి. అలాగే యూఎస్ లో అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారానే 'దేవర' 2 మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ ని ఇప్పటి వరకు అందుకుంది. ఇది నిజంగా రేర్ ఫీట్ అని చెప్పొచ్చు. ఇదిలా ఉంటే తెలుగు రాష్ట్రాలలో కూడా 'దేవర' స్పెషల్ షోలు పడుతున్నాయి. ముఖ్యంగా నైజాంలో మొదటి రోజు అర్ధరాత్రి ఒంటి గంటకి స్పెషల్ షోలు వేసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నైజాంలో మొత్తం 29 స్క్రీన్స్ లో అర్ధరాత్రి 1 కి షోలు వేయబోతున్నారు. ఇక ఈ షోలకి టికెట్ పై 100 రూపాయిలు అదనంగా పెంచుకోవడానికి పర్మిషన్ ఇచ్చారు. అలాగే మొదటి రోజు 4 గంటలకి మరో షో వేసుకోవడానికి కూడా పర్మిషన్ ఇచ్చారు. ఈ షోలకి కూడా టికెట్ ధరని 100 రూపాయిలు ఎక్కువగా పెంచుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ లెక్క ప్రకారం నైజాంలో మొదటి రోజు 'దేవర'కి 6 షోల వరకు పడనున్నాయి. టికెట్ ధరలు కూడా భారీగా పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంతో బుక్ మై షోలో ఇప్పటికే అమ్మకాలు మొదలు పెట్టారు. ఏపీలో సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ కూడా జెట్ స్పీడ్ లో జరుగుతున్నాయి. దీనిని బట్టి దేవర మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతగా వెయిట్ చేస్తున్నారో అర్ధం చేసుకోవచ్చు. ఇక హైదరాబాద్ వరకు బుక్ మై షోలో మల్టీ ప్లెక్స్ టికెట్స్ ఓపెన్ చేయగా ఆల్ మోస్ట్ చాలా వరకు హౌస్ ఫుల్ అయిపోయాయి.మొదటి 10 రోజుల వరకు రోజుకి ఐదు షోలు వేసుకోవడానికి అనుమతులు లభించాయి. సినిమాకి ఏ మాత్రం పాజిటివ్ టాక్ వచ్చిన కూడా ఏపీ, తెలంగాణాలో కలెక్షన్స్ సునామి సృష్టించడం గ్యారెంటీ అని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఆరేళ్ళ తర్వాత ఎన్టీఆర్ నుంచి సోలోగా 'దేవర' మూవీ వస్తోంది. దీంతో ఫ్యాన్స్ చాలా ఆకలి మీద ఉన్నారు. మూవీ ప్రమోషన్స్ కూడా మేకర్స్ స్ట్రాంగ్ గానే చేశారు. ప్రీరిలీజ్ ఈవెంట్ కి క్రౌడ్ ఎక్కువ మంది రావడం వలన కంట్రోల్ చేయడం కష్టం అయ్యింది. దీంతో ఈవెంట్ క్యాన్సిల్ అయ్యింది. ఈ ఈవెంట్ క్యాన్సిల్ అవ్వడం ద్వారా 'దేవర' సినిమాకి ఎక్స్ ట్రా మైలేజ్ వచ్చిందనే టాక్ సోషల్ మీడియాలో వినిపిస్తోంది. 'దేవర'లో ఎన్టీఆర్ యాక్షన్ ఎలివేషన్, జాన్వీ కపూర్ గ్లామర్ షో, సైఫ్ అలీఖాన్ పవర్ ఫుల్ విలనిజం చూడటానికి ప్రేక్షకులు కూడా ఎదురుచూస్తున్నారు.

## మహేష్ కొత్త లుక్.. ఈ హాలీవుడ్ స్టార్ స్ఫూర్తి?



సూపర్ స్టార్ మహేష్ బాబు కొత్త లుక్ టాలీవుడ్ సర్కిల్స్ సహా అభిమానుల్లో బిగ్ డిబేట్ గా మారింది. మహేష్ లుక్ కి స్ఫూర్తి ఫలానా హాలీవుడ్ స్టార్! అంటూ కొందరు నెటిజనులు సోషల్ మీడియాల్లో పోస్టులు పెడుతున్నారు. ఈ లుక్ పై రకరకాల థియరీలు పుట్టుకొచ్చాయి. ఎవరికి వారు మహేష్ బాబు లుక్ పై మీమ్స్ తో సరదాగా స్పందిస్తుండడం మరింత ఉత్కంఠ పెంచుతోంది. అంతేకాదు %యూవీదీ%29 లుక్ కి 'జాన్ విక్' స్టార్ కీనూ రీవ్స్ స్ఫూర్తి! అంటూ ఒక నెటిజన్ ఎక్స్ ఖాతాలో కీనూ ఫోటోతో మహేష్ బాబు ఫోటోని జోడించి పోలిక చెప్పారు. నిజమే.. మహేష్ కొత్త గెటప్ ఇంచుమించు అలానే ఉంది. కీనూ రీవ్స్ ఇటీవల ఒక కొత్త హెయిర్ స్టైల్ తో అభిమానులను అలరించారు. భారీ యాక్షన్ చిత్రం 'జాన్ విక్'లో అతడి రూపం పెద్ద చర్చనీయాంశమైంది. ఇప్పుడు రాజమౌళి- మహేష్ బాబు బృందం దీనిని ఇష్టపడ్డారా? మహేష్ న్యూలుక్ కి అతడే ప్రేరణ అనుకోవాలా? అంటూ ఒకటే చర్చ మొదలైంది. కీనూ రీవ్స్ లుక్ మ్యాట్రిక్స్ ఫ్రాంచైజీలో అల్టిమేట్ గా ఉంటుంది. కీనూ స్టైలిష్ లుక్, అద్భుతమైన నట ప్రదర్శనకు మతి చెడుతుంది. జాన్ విక్ లోను అతడు చాలా వేగం ఉన్న హీరోగా కనిపించాడు. అందుకే మహేష్ బాబు అతడి స్ఫూర్తితో అదే రూపంతో కనిపిస్తుంటే ఫ్యాన్స్ ఎగ్జయిట్ అవుతున్నారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151."PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,"CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in